కోరుకొండ సైనిక్ స్కూలు
ఎంట్రెన్స్ పరీక్షలో ఎనిమిదవ తరగతి సీట్లు పొందినందుకు సంతోషం
శ్రీ వాణీ నికేతన్
పాత పశువుల ఆసుపత్రి వద్ద, గుడివాడ.
శిక్షణ: నర్సరీ నుండి యస్.యస్.సి.
సెక్షనుకు 13 మంది విద్యార్థులు మాత్రమే.
అడ్మిషన్ మే 25 నుండి

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ELLEN
ISI
ఎల్లెన్ మోటార్స్, వంప్స్, మోనోబ్లాక్స్, లిక్విడ్ రింగ్ వాక్యూం పంప్స్, వైకింగ్ మోటార్స్ & మోనోబ్లాక్స్
బంగారు పతకం అవార్డు పొందినది.
ఫోన్: 75967
ఎల్లెన్ ఇండస్ట్రీస్
7-8-177, నూనెమండి, సికింద్రాబాదు.
బ్రాంచి: 18-6-15, డా. పతేలోడి, విశాఖపట్నం-517001 (ఆం.ప్ర.)

ANDHRA PATRIKA — Regd. No. H/HD 231—Licenced to Post Without Prepayment. — హైదరాబాదు — సోమవారం — 17-5-1982 — సంపుటం: 69 — సంచిక: 45 — పుటలు: 6 — వెల: 50 పైసలు — HYDERABAD EDITION

ఆక్రమణలు కాదు - సివిల్ వివాదాలు: రెవెన్యూ మంత్రి జనార్దనరెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 16:

అంత నగరాలలో భూ ఆక్రమణలు గూర్చి గోరంతలు కొండంతలు చేసి చెప్పడంవల్ల రాష్ట్రానికి చెడ్డపేరు వస్తుందని రెవెన్యూశాఖ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి పేర్కొన్నారు.

భూ ఆక్రమణలకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే నివారణ జరి పిస్తోందనీ, ఆ కారణంతో పిటిషనులు అయినవారికి ఎవరికి భూమి ఎవరిదో వెల్లడవుతుందని ఆయన అన్నారు.

భూములు ఆక్రమణ దేశంలో కొత్త గాదనీ అయితే హైదరాబాదులో కొంచెం ఎక్కువగా ఉన్నదనీ, అయితే దీనిని భూ ఆక్రమణ అనలేమని శ్రీ జనార్దన రెడ్డి అదివారం పత్రికలవారితో అన్నారు.

దేశ విభజన జరిగినప్పుడు అనేక మంది ఆస్తిపాస్తులు వదలి పెట్టి పాకిస్తాన్‌కు వెళ్ళి పోయారనీ, వారి ఆస్తులలో కొన్నింటిని వారి వారసులు, తదితరులు ఆక్రమించారని, ఆ ఆస్తులు ప్రభుత్వానివని ప్రభుత్వం కాదు తమదే అని ఆ ప్రైవేటు వ్యక్తులు వివాదపడుతున్నారని ఇరు పార్టీల వదగల కాక్షుమెంట్లను పరిశీలించడం జరుగుతోందని మంత్రి వివరించారు.

ఇది భూ ఆక్రమణలు కాదనీ, సివిల్ వివాదాలని ఆయన వ్యాఖ్యానించారు ఈ కేసులను ఒక జాయింట్ కలెక్టరు, రెవెన్యూ డివిజనల్ అధికారి పరిశీలిస్తున్నారని ఆయన చెప్పారు.

ఈ భూములు ఆ వ్యక్తి ఆక్రమించారు, ఈ వ్యక్తి ఆక్రమించారని వాదోపవాదాలు చేసుకోవడం వంచిది కాదనీ, దీనిని రాజకీయ దృక్పథంతో ఆలోచించరాదని శ్రీ జనార్దనరెడ్డి చెప్పారు.

కలైడోస్కోప్

పెళ్లికి పసుపుతాడు, మట్టి గాజులు వేసుకెళ్ళు. దొంగల భయం ఎక్కువగా ఉంది!

రామగుండంలో ఘోరప్రమాదం: నలుగురు ఇంజనీర్ల దుర్మరణం

కరీంనగర్, మే 16:

రామగుండంలోని జాతీయ థర్మల్ కార్పొరేషన్ వద్ద నిర్మాణంలో వున్న ఒక పొగగొట్టం తనిఖీకి లిఫ్ట్‌లో వెళిన నలుగురు యువ ఇంజనీర్లు ఇద్దరు అడుకూలీలు లిఫ్ట్ కూలిపోగా మరణించారు.

185 మీటర్ల ఎత్తు నుంచి సాంకేతిక లోపంవల్ల ఈ లిఫ్ట్ నేలకూలిపోయింది.

ఈ ప్రమాదం శనివారం రాత్రి 9.30కి సంభవించింది. అరుగురూ అక్కడికక్కడే మరణించారు, మరణించిన ఇంజనీర్లు నలుగురూ దాదాపు 30 ఏళ్ళ వయసువారు, వారి పేరు: ఎస్. పి. జోసెఫ్, లక్ష్మీనారాయణ, పి. వెంకటేశ్వరరావు, ఎస్. ఆర్. సింగ్.

ఈ నిర్మాణం పనిని హిందూస్థాన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నిర్వహిస్తోంది.

ప్రమాదం గురించి తెలియగానే జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంటు, డి. ఐ. జి. ప్రమాద స్థలాన్ని సందర్శించారు.

జాతీయ థర్మల్ కార్పొరేషన్ ఈ ప్రమాదంపై దర్యాప్తుకు ఒక సంఘాన్ని నియమించింది. (కరం)

తిరుమల కొండపై ఆలయంవద్ద కాల్పులు: నలుగురికి గాయాలు

హైదరాబాదు, మే 14:

తిరుమల తిరుపతి దేవస్థానం భద్రతా సిబ్బంది తిరుమలలో ఆలయం వద్ద ఆదివారంనాడు రాళ్ళు రువ్వుతున్న గుంపును చెదరగొట్టేందుకు జరిపిన కాల్పుల్లో నలుగురు వ్యక్తులకు తూటా గాయాలు తగిలాయి.

గాయపడిన వారిలో తిరుపతి పట్టణ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ కృష్ణయ్య కూడా ఒకరని డెకెర్ జనరల్ ఎస్ పోలీస్ శ్రీ ఆనందరామ్ ఆదివారం రాత్రి ఎలిజబెత్‌పేట అతిథి గృహంలో విలేకరులకు తెలియజేశారు.

టి. టి. డి. భద్రతా సిబ్బందికీ, వీధుల్లో తిరిగి వచ్చేవారు అమ్ముకునే వారికీ, ప్రజలకు అంతకుముందు జరిగిన ఘర్షణలో మరో 17 మంది గాయపడ్డారు. ఇందులో తొమ్మిది మంది స్థానికులు, ఇద్దరు యాత్రికులు, ఆరుగురు భద్రతా సిబ్బంది.

ఆలయం వద్ద రెచ్చేవ్వ లేని ఒక వ్యాపారి మత్తగ్రందాలు అమ్ముతున్నవుడు భద్రతా సిబ్బందిలో ఒకరు అత్యంతరం చెప్పడం తగాదా ప్రారంభమైనట్లు ఇక్కడకు అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది. వ్యాపారి ఆ భద్రతా ఉద్యోగిని కొట్టాడని, ఇది తెలిసి మిగిలిన భద్రతా సిబ్బంది అక్కడికి రావడం, వ్యాపారికి వత్తాసుగా కొందరు స్థానికులు, ఇతర వ్యాపారులు రావడంతో ఘర్షణ తీవ్ర స్థాయికి చేరుకున్నది.

వ్యాపారిని సమర్థించే జనం భద్రతా సిబ్బందిపై రాళ్ళు, సోడా సీసాలు, కొబ్బరికాయలు విసిరారని, దీనితో భద్రతా సిబ్బంది కాల్పులు జరిపారని తెలుస్తున్నదిగాయపడినవారిని తిరుమలలోని టి. టి. డి. ఆసుపత్రిలోనూ, తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రిలోనూ చేర్చారు.

ఈ కొట్లాట గురించి తెలియగానే చిత్తూరు జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. కె. గోయల్ తిరుమల వచ్చారు.

పాక్‌లో రాజకీయ ఖైదీల విడుదలకు ఉద్యమం

కరాచీ, మే 16:

పాకిస్తాన్‌లో అసర్‌ఖాన్, బెనజీర్ భుట్టోనహా వందలాది రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఏర్పడిన 8 పార్టీల ఉద్యమం వారు కోరారు.

ఈ ఉద్యమం కేంద్ర కార్యాచరణ సంఘ సమావేశము బేగం నవరత్ భుట్టో అధ్యక్షతన జరిగింది. విచారణ జరపకుండా రాజకీయ ఖైదీలను జైళ్లలో వుంచారని ఆమె విమర్శించారు.

అధ్యక్షుడు శ్రీ జియా ఉల్ హక్ చేస్తున్న ప్రకటనలు బాధ్యతారహితంగాను, వరవ్వర విడుదలగాను వున్నాయని, సైన్యానికి రాజకీయపాత్ర యివ్వాలన్న జియా కోరిక ఇస్లామిక్ సూత్రాలకు విరుద్ధమని కార్యాచరణ సంఘం విమర్శించింది.

ఎన్.టి.ఆర్. యువసేన రిలే నిరాహార దీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 16:

"బొబ్బిలిపులి" చిత్రానికి సెన్సార్ సర్టిఫికేటు ఇవ్వనందుకు నిరసనగా ఎన్. టి. ఆర్. యువసేన శనివారంనుండి ఇక్కడ సచివాలయం వద్ద రిలే నిరాహార దీక్ష ప్రారంభించింది.

"సెన్సార్ నిరంకుశత్వం నశించాలి", "రాజకీయాలకు సినిమా రంగాన్ని బలిచేయవద్దు" అనే నినాదాలుగల బేనర్లను నిరాహారదీక్ష శిబిరం వద్ద తగిలించారు. శిబిరం ముందు తెలుగు దేశం అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు ఆరడుగుల చిత్రాన్ని ఉంచారు.

రెండవరోజు - ఆదివారం—నిరాహార దీక్షలో ఎన్. టి. ఆర్. యువసేనకు చెందిన శ్రీయుతులు దుర్గాప్రసాద్, మూర్తి, ప్రేమకుమార్, పీటర్ సన్, సూర్యకుమార్ పాల్గొన్నారు.

కలకత్తాలో రు. 14 లక్షల బంగారం పట్టివేత

కలకత్తా, మే 16:

కలకత్తా విమానాశ్రయంలో 10 మంది ప్రయాణికులనుండి 14 లక్షల విలువచేసే పదేకి బంగారం స్వాధీనం చేసుకున్నట్లు కస్టమ్స్ అధికారవర్గాలు తెలియజేశాయి. వీరంతా నేపాల్‌కు చెందినవారని ఈ వర్గాలు తెలిపాయి. వీరితో పాటు మరో ప్రయాణికుని కూడా నిర్బంధించారు.

మిగులుభూమి పంచకపోతే సిపిఐ అధ్యర్యంలో ఆక్రమణ ఉద్యమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 16

సుప్రీంకోర్టు భూ పంపకరణలపై ఇటీవల ఇచ్చిన తీర్పు రీత్యా రాష్ట్రంలో తక్షణం 10వేల ఎకరాల మిగులు భూమి పంపిణీకి సిద్ధంగా వుందని కమ్యూనిస్టు పార్టీ శాసన సభాపక్ష నాయకుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వర రావు చెప్పారు.

తెలంగాణంపై జరిపిన భూమి అమ్మకాలు చెల్లవని అటి భూమిని అమ్మకందారు అనిగానే పరిగణించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ఆయన చెప్పారు.

ఈవిధంగా తెల్ల కాగితంపై భూమి అమ్మకం, బదలాయింపు జరిపిన ఐదుగురు బడాభూస్వాములు, జమీందారులు మంచి ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే 10 వేల ఎకరాల భూమి స్వాధీనం చేసుకోవచ్చని అన్నారు.

పల్లవల్లిరాజా కుటుంబంనుంచి 4000 ఎకరాలు, హుకుంపేట (వ. గోదావరి) జమీందారు నుంచి 3000 ఎకరాలు, దొమ్మేరు (వ. గోదావరి) జమీందారు నుంచి 1000 ఎకరాలు మిగులు భూమి స్వాధీనం చేసుకోవాలి. కవి లెళ్ళవరపురం (తూ. గో.) జమీందారు నుంచి 800 ఎకరాలు తీసుకు శ్రీ హరిశ్చంద్రప్రసాద్‌నుంచి 600 ఎకరాలు మిగులు సుప్రీంకోర్టు తీర్పువల్ల తెలుస్తున్నవని చెప్పారు.

ఈ ఐదుగురు భూస్వాములు కాంగ్రెస్ (ఐ) నాయకులని, వీరి కొడుకులుమనుకు "తెలుగు దేశం" పార్టీ కార్యకర్తలని శ్రీ రాజేశ్వర రావు చెప్పారు.

ఈ భూమిని రెండు నెలలలోగా భూమిలేని పేదలకు పంపిణీ చేయకపోతే ఈ భూమిని ఆక్రమించే ఉద్యమాన్ని వచ్చే అగస్టునుంచి ప్రారంభిస్తారని వ్యవసాయ కూలీలు, భూమిలేని పేదలు తమ పార్టీ ఆధ్వర్యంలో హెచ్చరించారు.

రాష్ట్రంలో మొదట 22 లక్షల ఎకరాల మిగులు భూమి వున్నట్లు ప్రభుత్వము ప్రకటించింది. కాని కేవలం 12 లక్షల ఎకరాలే స్వాధీనం చేసుకున్నదని చెప్పారు.

అయితే కెవలం మూడున్నర లక్షల ఎకరాలే ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. కేవలం తెల్లకాగితంపైన జరిపిన భూమి బదలాయింపు కూడా చెల్లగలవనే హైకోర్టు తీర్పువల్ల దాదాపు 8 లక్షల ఎకరాల మిగులు భూమి పంపిణీ జరగలేదని అన్నారు.

ఏదో ఒక సాకుతో ఈ మిగులు భూమి పంపిణీని ప్రభుత్వం చాలా కాలంగా వాయిదా వేస్తూ వచ్చిందని, కాని ఇటీవలి సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా ఇప్పటి ఎత్తుగడలో ప్రభుత్వం పి. లవాయకులకు విజ్ఞప్తి చేశారని చెప్పారు.

కాబట్టి పంపిణీ సమర్థవంతంగా జరగాలంటే భూపరిమితి చట్టాన్ని బిగువుగా అమలు చేస్తుందని, ఇది ప్రజల్ప్రత్యాశకి పరీక్ష సమయమని చెప్పారు.

చల్లపల్లి జమీందారుకు మొదట 17 వేల ఎకరాల భూమి వుండేదని, చాలాభాగం క్రమంగా అమ్మేశారని అన్నారు. భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టంనుంచి తప్పించుకోవడానికి చల్లపల్లి జమీందారు 2651 ఎకరాల కృష్ణా జిల్లాలోని చల్లపల్లి సుగర్ ఫ్యాక్టరీకి బదిలీ చేశారు. మరో వేయి ఎకరాలకు పైగా ఇంటి దైవం పేర, బంధువుల పేర, చివరికి జినామిగా కూడా బదిలీ చేశారని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ భూపరిమితి చట్టం చల్లపల్లి సుగర్ ఫ్యాక్టరీ భూములకు వర్తిస్తుందని గత డిసెంబర్ లో మద్రాసు హైకోర్టు తీర్పు ఇచ్చింది. దానిపై అప్పీలును సుప్రీంకోర్టు కూడా స్వీకరించలేదని చెప్పారు.

మద్రాసు హైకోర్టు తీర్పువచ్చి, ఇన్ని నెలలయినా, ప్రభుత్వం ఏటి వ్యత్యాసం తీసుకోలేదని శ్రీ రాజేశ్వరరావు విమర్శించారు.

భూపరిమితి చట్టం లోసుగులు వరి చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రిని కలుసుకొని ఆంధ్ర ప్రదేశ్ కిసాన్ సభ, ఎ.పి.టి.యు, ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి చేశారని చెప్పారు.

అధ్యక్షుల అదృశ్యం: లిబియావో వర్గం నక్సలైట్లపై పోలీసుల అనుమానం

కలకత్తా, మే 16:

కృష్ణనగర్ తూర్పు నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న జనతా అభ్యర్థి శ్రీ కాశీకాంత మైత్రా, కాంగ్రెస్ (జె) అభ్యర్థి శ్రీ గోపాలి సర్కార్, కృష్ణనగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శ్రీ శిబిచౌదరి జాడ యింతవరకూ తెలియరాలేదు. అయితే పోలీసులు జరిపిన అన్వేషణలవల్ల ఈ నాయకుల అపహరణకు సంబంధించిన కొన్ని వివరాలు తెలియవచ్చాయి.

శుక్రవారం సాయంత్రం కృష్ణనగర్ తూర్పు నియోజకవర్గంలోని కాలీనగర్ వుండి ఈ ముగురు నాయకులను ఒక తెల్లని అంబాసిడర్ లక్జరీ టాక్సీలో దుండగులు బలవంతంగా తరలించుకు పెళ్ళినట్లు తేలింది. ఈ టాక్సీ అక్కడికి 16 కి. మీ. దూరంలోగల బుద్బుపులియా చేరింది. అక్కడినుండి ఈ టాక్సీ ఏ దారిన ప్రయాణం చేసిందో ఇంకా తెలియరాలేదు కాని టాక్సీ మాత్రం చీర్ భూమ్ జిల్లాలోని చేవాస్ పారాలో వదలివేయబడింది.

ఈ టాక్సీ శనివారం ఉదయంనుండి దేవన్‌పారాలో నే వదిలివుందనీ, పోలీసులు ఆదివారంనాడు దీనిని కనుగొన్నారనీ, ఇందులో పైభాగం కొంత చెప్పి తిన్నట్లు కనిపిస్తున్నదనీ పోలీసు ఐ. జి. శ్రీ సత్యప్రతిదాసు పిల్లడించారు.

టాక్సీలోని నాయకులు ఏమైందీ యింతవరకూ తెలియరాలేదు. పోలీసుల గాలింపు యింకా జరుగుతూనే వుంది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సరిహద్దు జిల్లాలకూ, బీహార్ ప్రభుత్వానికీ హెచ్చరికలు పంపింది.

పోలీసులకు అందిన సమాచారాన్ని అనుసరించి నాయకుల అపహరణకు వినియోగించబడిన టాక్సీ స్వంతదారు అషిత్ హాల్దార్ నక్సలైట్లలో లిబియావో అనుకూల వర్గానికి చెందిన "విప్లవ ప్రభుత్వం" ఈ టాక్సీని బలవంతంగా స్వాధీనం చేసుకుంది. ఈ వర్గమే నాయకులను అపహరించిందని పోలీసులు అనుమానిస్తున్నారు.

అపహరణ జరిగిన 12 గంటల తరువాత కాని ఫిర్యాదు అందక పోవటం అషిత్ హాల్దార్ తన టాక్సీ బలవంతంగా లాక్కోబడిందని ఫిర్యాదు చేయక పోవటం కారణంగా దర్యాప్తు అలస్యంగా ప్రారంభమైంది. ఈ లోపున ఆచూకీలు అస్పష్టమైనాయి.

ఇదిలా వుండగా నాయకుల అపహరణను గురించి విచారించటానికి కృష్ణనగర్ చేరుకున్న ప. బెంగాల్ ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ఎస్. కృష్ణమూర్తి నదియా జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితి కీలకంగా వుందని, ఎన్నికలకు అనుకూల పరిస్థితిలేదనీ మార్క్సిస్టులు మినహా మిగిలిన రాజకీయ పార్టీల వాదంటగా పిర్యాదులొచ్చాయనీ, ఈ విషయం తాము ప్రధాన ఎన్నికల అధికారికి తెలియచేశామనీ అన్నారు.

పిలిగురిలో దాదాపు 70 మంది నక్సలైటు అదివారం ఉదయం రెండు దినపత్రికల కార్యాలయాలపై దాడి జరిపి రోటరీ, ఆఫ్‌సెట్ యంత్రాలకు నిప్పు అంటించారు. ఎన్నికల తార్పిలు ప్రచురించటమే ఈ పత్రికలు చేసిన అపచారం.

పత్రికా కార్యాలయాలపై ఎన్నికలు బహిష్కరించాలని కోరే పోస్టరు అతికించిన తరువాత తారు పెట్టారు. పోతూపోతూ బాంబులు ప్రేల్చారు.

★ కొడుకు చేతిలో తల్లి హత్య

మొగుణ్ణి కొట్టి మొగసాలకెక్కిన తులసిని మొగుడు భాగర్ చెయ్యాక పోతుంటే, కడుపు రక్తంతో ఉండే కన్నకొడుకుకి ఎంత అవమానం?

తంజావూరు జిల్లా వల్లిందపట్టు గ్రామంలో 15 ఏళ్ల క్రితం ఒక శ్రీ మొగుణ్ణి, కొడుకుని వదిలేసి, పెళ్లయిన పరాయి పురుషుడు వెంట బడ్డది. పోయిన పనిని పోకుండా ఈ మధ్య కొడుకుకోసం తిరిగి గ్రామానికి రావటం మొదలు పెట్టింది. ఊళ్లోకొడుకు తిరెత్తి తిరగటానికి పోతున్నాడు. అతడికి ఇప్పుడు 22 ఏళ్లు. ఇరుగు పొరుగూ చెవులు కోసుకొంటున్నారు. అవమానం భరించలేక అతను తల్లిని ఒక పదుగుగుడుతోటలో కొడవలితో కోసి చంపాడు.

★ మగబిడ్డ తర్వాతే శాశ్వత నిరోధం

కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు పెద్దాళ్లు కులాల వారని ఎక్కువగా అవస్థపడుతున్నాయి. దీనికి కారణం లేమి. పైగా ఆపరేషన్ చేయించు కొన్నందుకు ప్రతిఫలం ముడుతుంది. పెంగూడు గ్రామీణ ఆరోగ్య శిక్షణ కేంద్రం. కలకత్తా అఖిల భారత ప్రజారోగ్య సంస్థ సంయుక్తంగా నిర్వహించిన దర్యాప్తులో పై విషయం స్పష్టం అయింది. 1-2 సంతాన నిరోధక శస్త్ర చికిత్సలలో 19 శాతం పెద్దాళ్లు కులాల వారివే మొత్తం జనాభాలో వీరి సంఖ్య 23 శాతం. శస్త్రచికిత్స చేయించుకొంటున్న వ్యవసాయ కూలీల శాతం 21.9 నుండి 30.9కి ఈ మధ్య పెరిగింది.

ఈ దర్యాప్తులో ఇంకో ఆసక్తికరమైన విషయం తెలిసింది. చాలా మంది మగపిల్లవాడు పుట్టేవరకు శాశ్వత నిరోధక చికిత్స చేయించుకోడానికి ముందుకురారు. కనీసం ఒక్కమగబిడ్డయినా ఉంటే శస్త్రచికిత్సకు జంకరు.

★ దాహం తెచ్చే తంటా

ఎండాకాలం - దాహం - గొంతుక ఆర్చుకు పోతోంది. బస్సులలోని ప్రయాణికులు ఎండిన గొంతుకతో ఎదురు చూస్తుంటారు. సోడాలు, శర్బతులు అమ్మే కుర్రకారు కేకలు. పదన్నప్పటికి బలవంతంగా గొంతుక తెరచి పోస్తారేమో అన్నంత భయం వేస్తుంది. దిక్కులేనివాడు కిచ్చల్లో కందులు వేయిస్తారు. కడప జిల్లా రాజంపేట తాలూకా రెడ్డి కోడూరు బస్సుస్టాండులో ఇదే గోల. అమ్మా మీ తాతగారి దగ్గరకు త్రాగమన్నారని చెబుతారు. అమాయకులైన స్త్రీలు, పిల్లలు తాగేస్తారు. పెనలిస్వాధిని వేరిస్తారు. నువ్వు ఇప్పుడు మేం తాగాం, పైసలు మాకెక్కడివి అంటే మీనరే, రోజూ రామరావణయుద్ధం. డ్రింక్స్ ఇవ్వమని చెప్పినమని విసిగించావు అని గద్దిస్తే, ఏమో మా కాలం తెలుసు నా డ్రింకు పైసలు నాకు కావాలి అంటారు ఆ అమ్మేవాళ్ళు. స్త్రీ ప్రయాణికులు జాగ్రత్త వహించాలని చాలా మంది హెచ్చరిస్తున్నారు.

★ ఎడారి పంట

ఎడారులు వృక్షశూన్యమైనా కనీసం పంచాలంటే ఖర్జూరపు చెట్టు నాటితేసరి. బికానీరులోని ఖర్జూరపు వృక్షాల పరిశోధన సంస్థవారు ఆ పనే చేశారు. ప్రయోగాత్మకంగా కొద్దికాలం క్రితం వేసిన చెట్లు ఇప్పుడు కాయకొచ్చేయి. "సముద్రాలంత విస్తారమైన అరబ్ దేశాలలో సంపద్గా ఇవి పండుతున్నప్పుడు రాజస్థాన్‌లో ఎందుకు పండించకూడదు" అని ఇక్కడి ప్రయోగం చేశారు. బరూరపు రేట అక్కడి రైతుల జీవనోపాధిని పెంచుగు వరుసుందని రాజస్థాన్ ప్రభుత్వం అభివర్ణిస్తోంది.

విద్యుత్ పంపిణీ సహకార సంఘాలకు అప్పగించే యోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 16:

విద్యుత్ పంపిణీని పూర్తిగా సహకార సంఘాలకు అప్పగించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని రాష్ట్ర విద్యుత్, రెవెన్యూశాఖలమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి వెలడించారు.

శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రంలో ఒక్కొక్కటి 110 మెగావాట్ల శక్తిగల రెండు యూనిట్లు జూన్ నెలలో ఉత్పత్తిని ప్రారంభిస్తాయని ఆయన చెప్పారు.

జూబిలీ హిల్స్‌లో 33/11 కె. వి. సబ్ స్టేషనుకు శ్రీ జనార్దనరెడ్డి ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర విద్యుత్ బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎన్. తాతారావు అధ్యక్షత వహించారు.

జంటనగరాలలో విద్యుత్ సరఫరాను మెరుగుపరచేందుకు రు. 90 కోట్లు ఖర్చు కాగల పథకాన్ని అయిదేళ్ళలో పూర్తిచెయ్యవలసిందిగా మంత్రి అధికారులను కోరారు. నగరంలో వోల్టేజిని ఏడాది లోగా మెరుగుపరచవలసిందిగా కోరారు. మెట్రోపాలిటిరీ ప్రత్యేక మండలిగాచేసి, చీఫ్ ఇంజనీర్‌ను నియమించదలిచామని ఆయన చెప్పాడు. అవసరమైతే సికిందరాబాదులు ప్రత్యేక సర్కిల్‌ను ఏర్పాటు చేయమని బోర్డుకు సూచించారు.

రాష్ట్ర విద్యుత్ బోర్డుకు స్వతంత్రంగా వ్యవహరించే అధికారం ప్రభుత్వం ఇస్తుందనీ, అయితే అధికారులు తమ విధుల నిర్వహణలో విఫలమైతే వారిని ఉద్యోగంనుండి పీకేస్తుందని మంత్రి హెచ్చరించారు.

ఫ్యూజు ఎప్పుడు పోయింది, విద్యుత్ బోర్డు ఉద్యోగి ఎప్పుడువచ్చి ఫ్యూజు వేసింది తెలిపే వివరాలుగల బోర్డ్ కార్డులను వినియోదారులకు నప్పయి చేసే విధానాన్ని ప్రవేశ పెట్టబోతున్నామని మంత్రి తెలిపారు.

శ్రీ తాతారావు మాటాడుతూ మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో 25 శాతం జంట నగరాలు, పరిసర ప్రాంతాలలో వినియోగం అవుతోందన్నారు. ఈ కొత్త సబ్ స్టేషన్‌వల్ల నగరంలో విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందన్నారు.

ఈ సందర్భంగా ప్రచురింపబడిన ప్రత్యేక సంచికను మంత్రి ఆవిష్కరించారు.

సీనియరుడు శ్రీ అక్కినేని నాగేశ్వర రావు, బంజారాహిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ, విద్యుత్ బోర్డు సభ్యులు శ్రీ ఐ. ఐనవరాజు, డిటీ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ జి. సుందరరావు ప్రభృతులు ప్రసంగించారు.

డివిజనల్ ఇంజనీరు శ్రీ నాగభూషణం వందన సమర్పణ చేశారు.

రాష్ట్రరాజకీయపరిస్థితి: ప్రధానికి అంజయ్య లేఖ

విశాఖపట్నం, మే 16:

మాజీ ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి రెండు పేజీల వుత్తరం ఒకటి వ్రాశారు. ఇందులో రాష్ట్ర రాజకీయ పరిస్థితిని వివరించినట్లు ఆయన చెప్పారు.

ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈ ఉత్తరం శనివారంనాడు వ్రాశామని, ప్రధానికి అందిన తరువాత ఈ లేఖను పత్రికలకు విడుదల చేస్తామని ఆయన చెప్పారు.

విలేకరులు ఎంత బ్రతిమిలాడినా శ్రీ అంజయ్య లేఖలో ఏమి వ్రాసినదీ వెలడించలేదు.

శ్రీ అంజయ్య నిన్న ఇక్కడికి వచ్చారు. అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనంచేసుకున్నారు.

హైదరాబాదులోని భూముల ఆక్రమణ వ్యవహారం గురించి ప్రస్తావించగా దీనిగురించి న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని, అప్పుడే నిజా నిజాలన్నీ బయటికి వస్తాయని శ్రీ అంజయ్య అన్నారు.

ప్రజలకు సంబంధించిన ప్రధాన సమస్యలనుండి దృష్టి మళ్ళించాలని చూసేవారు ఇంకా కాంగ్రెస్ లోపల, పెదవుల కూడా వున్నారనీ ఆయన అన్నారు. 5-10 ఎకరాల భూమిపై శిస్తులేదు. వ్యవసాయ కూలీల సామాజిక భద్రతా విధికంపటిలా చెప్పినట్లే ప్రభుత్వం చేపట్టవలసి వున్నదని తాను ముఖ్యమంత్రిగా వున్న రోజులలో వాటిని అమలు పరచమని అనేక ఆదేశాలు జారీచేశామని ఆయన చెప్పారు.

ఆ ఆక్రమణ దారులపై తాను ముఖ్యమంత్రిగా వున్నప్పుడు గట్టి చర్యలు తీసుకున్నానని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

పి.ఎల్.వో అధ్యక్షుడు అరాఫత్ నగరానికి రాక

హైదరాబాదు, మే 16:

పాలస్తీనా విమోచన సంస్థ (పి.ఎల్.వో.) అధ్యక్షుడు శ్రీ వై. అరాఫత్ మే 22న హైదరాబాద్ సందర్శిస్తారని ఇండో-అరబ్ లీగ్ అధ్యక్షుడు శ్రీ సయ్యద్ వికరుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇండో—అరబ్ లీగ్ ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో శ్రీ అరాఫత్ పాల్గొంటారని ఆయన చెప్పారు.

ఎవరీ కృష్ణంరాజు? నాదెండ్ల ప్రశ్న

హైదరాబాదు, మే 16:

'తెలుగు దేశం' పార్టీ సారిధ్యసంఘం సభ్యుడిగా శ్రీ యస్వీ రామారావును విమర్శించిన శ్రీ కృష్ణంరాజు అనే వ్యక్తిని సారథ్య సంఘం సభ్యుడుగా ఎన్నడు నియమించలేదని 'తెలుగు దేశం' పార్టీ నాయకులు శ్రీ నాదెండ్ల భాస్కరరావు తెలియజేశారు.

నేడు పత్రికలలో ప్రముఖంగా ప్రచురించిన శ్రీ కృష్ణంరాజు ప్రకటన నిరాధారమైనదని. ఇలాంటి వార్తలను ప్రచురించేముందు వాస్తవాలను నిర్ధారణ చేసుకుని ప్రచురించడం సమంజసమని ఆయన నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇలాంటి విమర్శలలో శ్రీ రామారావును, వారి కుటుంబాన్ని యాడకించడం శోచనీయమని. 'తెలుగు దేశం' పార్టీపట్ల అశేష తెలుగు ప్రజానీకంలో పెల్లుబుకుతున్న ఆదరాభిమానాలతో రాష్ట్రం వ్యాప్తంగా ఒక బలమైన శక్తిగా రూపొందడాన్ని ఓర్వలేని వారు ఇలాంటి పనులకు పూనుకుంటున్నారని శ్రీ నాదెండ్ల విమర్శించారు.

పార్టీ నాయకత్వ రుసుము, ప్రతినిధి రుసుము, విరాళాలు, ఆదాయాలకు సంబంధించి ప్రతి ఒక్క పైసాకు లెక్కలున్నాయని, ఎవరైనా ఎప్పుడైనా వాటిని చూడుకోవచ్చని ఆయన అన్నారు.

స్వార్థపరులైన రాజకీయవర్గాలు పనిగట్టుకుని సాగిస్తూన్న ఈ విధమైన ప్రచారాన్ని తెలుగు ప్రజలు ఎవరూ కొనరు చేయరని శ్రీ నాదెండ్ల తమ విశ్వాసాన్ని వెలిబుచ్చారు. (హా. వ.)

నేపాల్‌కు భారత్ రాయితీలు

ఖట్మాండు, మే 16:

భారత, నేపాల్ దేశాలు పరస్పర వాణిజ్యం పెంపొందించుకోవడానికి, నేపాలీ ఎగుమతులు అభివృద్ధి చేయడానికి వీలు కల్పించే పత్రంపై రెండు దేశాలు సంతకాలు చేశాయి.

అవగాహన, సర్దుబాటు, విశ్వాసం ప్రాతిపదికగా భారత్ వ్యవహరించి రవాణా విషయంలో కనీసం 10 రాయితీలు ఇచ్చింది. వాణిజ్యం గురించిన వ్యవహార విందనలు సూత్రప్రాయంగా ఆమోదించింది.

భారత వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ అజిత్ హుసేన్, నేపాలీ వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. కె. మల్లా నాలుగురోజులపాటు జరిగిన చర్చలలో పాల్గొన్నారు.

భారతి చూపిన సహకార వైఖరికి శ్రీ మల్లా తమ సంతృప్తి వెలిబుచ్చారు. నేపాలీ ఓడరేవువాణిజ్యం పెంపుదలకు ఇక వీలు కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఒక మైలురాయి వంటిదిగా శ్రీ అజిత్ హుసేన్ వర్ణించారు.

వాణిజ్య, రవాణా పద్ధతులు సూక్ష్మ పరచబడినవని శ్రీ హుసేన్ చెప్పారు. నేపాల్ వెళ్లే వస్తువులకు కలకత్తా రేవులో క్లియరెన్స్ గడువు పెంచబడుతుందని సూచించారు. గోరఖ్‌పూరు వద్ద కూడా సరకులను దింపడానికి అంగీకారం కుదిరింది. హల్దియా రేవు రైల్వే సైడింగ్ సమీపాన స్థలాన్ని నేపాల్‌కు ఇస్తారు.

భారత్‌తో వాణిజ్యంలో నేపాల్‌కు వస్తున్న లోటు గురించి చర్చ జరుగలేదని శ్రీ హుసేన్ తెలిపారు. పందనూనెల వర్గీకరణలను సమవిగా నెలకొల్పే ప్రతిపాదనను భారత్ విచేదించిదన్నారు. భారత్‌గుండా జరిగే రవాణా ఖర్చులో తగ్గింపు వుండదనని శ్రీ మల్లా తమ ఆశాభావం వ్యక్తంచేశారు.

భారత ప్రతినిధివర్గ నాయకులు నేపాల్ వర్గీకరణలకు కార్యదర్శి శ్రీ సూర్యప్రసాద్ శ్రేష్ఠతోను, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ శంషేర్ రాణాతోను ఆర్థిక మంత్రి శ్రీ వంత్‌తోను చర్చలు జరిపారు.

స్మృత్యంజలి

గల్లా హరిప్రసాద్, M.A.,LL.B.

జన్మ తేది: 7—9—1951 మరణం తేది: 17—5—1981

మా ప్రియ కుమారుడు హరిప్రసాద్ మమ్మలను గత సంవత్సరం వదలి దివ్యలోకమునకు వెళ్లినందులకు, దయామూర్తికి స్మృత్యంజలి ఘటిస్తూ, వీరి ఆత్మకు శాంతికొరకై భగవంతుని ప్రార్థించు చున్నాము.

తండ్రి: జి. పుల్లయ్య, బస్ వోనర్, సాయినగర్, అనంతపురం.
తల్లి: జి. రాజమ్మ. భార్య: డా. వైదేహి, ఎం.బి.బి.ఎస్.
బిడ్డ: జి. హరివందన మరియు కుటుంబ సభ్యులు.

భారత ప్రభుత్వము

ట్రయినింగ్ కోర్సులలో ప్రవేశమునకు ప్రకటన

1. ట్రాక్టరు ట్రయినింగ్ & టెస్టింగ్ స్టేషన్, ట్రాక్టర్‌నగర్, బుద్ని (ఎం. పి.)—466 455.
2. ట్రాక్టర్ ట్రయినింగ్ సెంటర్, హిస్సార్ (హర్యానా) 125 001

I ఎ. సీరీస్ కోర్సు, 9 నెలల కాలవ్యవధి:

ట్రాక్టర్లు, పవర్ టిల్లర్స్ ఇరిగేషన్ పంప్ మరియు అగ్రికల్చరల్ మెషినరీల నడుపుట. సర్వీసింగ్ & ఎన్నిక చేయడం విషయాలపై వుండును.

అర్హత: యంత్రపరికరముల ద్వారా వ్యవసాయం నిర్వహించుటకు ఆసక్తిగల అభివృద్ధి సాధించిన రైతులు, ట్రాక్టర్ల మరియు వ్యవసాయ యంత్రముల యజమానులు, మాజీ-డిఫెన్స్ సర్వీసు ఉద్యోగులు మరియు కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంటులచే ప్రతిపాదింపబడిన వ్యక్తులు, వ్యవసాయ యంత్రములు ఉపయోగిస్తున్న ప్రైవేటు సంస్థల ప్రవేశమునకు అర్హులు. అయితే, వీరు కనీసం 8 వ తరగతి విద్యార్హతలు గల్గివుండి, హిందీ లేదా ఇంగ్లీషు చదవగల్గి మరియు వ్రాయగల్గి వుండి, 18 నుండి 40 వయస్సు మధ్య వయస్కులగి వున్న వారై వుండాలి.

ప్రారంభమగు తేది	మనియార్డరు చేరుటకు ఆఖరు తేది	భర్తీ చేయబడిన దరఖాస్తులు చేరుటకు ఆఖరు తేది
1982 సెప్టెంబరు 1	25—6—1982	15—7—1982

దరఖాస్తు ఫారములు: దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్ కొరకు రు. 2—50 మనియార్డరు ద్వారా లేదా నేరుగా చెల్లించి పై తెల్పిన కేంద్రాలలో తాము ప్రవేశము ఎవ్వరు పొందగోరుతారో వారు కేంద్రపు డైరక్టరు నుండి పొందవచ్చును.

స్టయిఫండు: ఉద్యోగం చేస్తున్న వ్యక్తులకు మినహా మిగతావారికి వెంకట రు. 70/— వంతున స్టయిఫండు గలదు.

II బి. సీరీస్ కోర్సు, 3 వారాల కాలవ్యవధి:

ఈ క్రింది వాటిలో అడ్వాన్సు ట్రయినింగ్ కోర్సు:—

(I) పవర్ టిల్లర్స్ ఎన్నిక, నిర్వహణ & ఉపయోగించు విషయాలపై
(II) ప్లాంట్ ప్రొటెక్షన్ పరికరముల నిర్వహణ, మరమత్తులు మరియు ఉపయోగించు విషయాలపై.
(III) పరిశోధన కొరకు యంత్రపరముల వాడకం.

అర్హత: కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ శాఖకు చెందిన సూపర్వైజరీ సాంకేతిక వ్యక్తులు, ప్రైవేటు సంస్థలు మెకనైజ్డ్ అగ్రికల్చర్ పనిచేయటంలో అనుభవగల విరుద్యోగ ఇంజనీరింగ్/అగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్సు/డిప్లమా పొంది వున్న వారు అర్హులు. మెకనైజ్డ్ అగ్రికల్చర్ నందు అనుభవంగల అభివృద్ధి సాధించిన రైతులకు కూడా కొన్ని సీట్లు గలవు.

ప్రారంభమగు తేది	దరఖాస్తులు చేరుటకు ఆఖరు తేది
1982 జులై 1	1982 జూన్ 1

III సి. సీరీస్ కోర్సు, 1½ నెలల కాలవ్యవధి:

ట్రాక్టర్లు మరియు అగ్రికల్చర్ మెషినరీ సర్వీసింగ్, వోవర్‌హాల్, నిర్వహణ మొదలగు విషయాలపైనను, ట్రాక్టర్ల మరియు అగ్రికల్చర్ మెషినరీ కన్స్ట్రక్షన్ మరియు రిపేరు సర్వీసు కేంద్రాల నెలకొల్పు విషయాలపై వుండును.

అర్హత: కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ శాఖల సాంకేతికవ్యక్తులు, ప్రైవేటు సంస్థల మరియు ప్రైవేటు టెక్నీషియన్లు/ఐ. టి. ఐ. శిక్షణ పొందిన ట్రాక్టర్ మెకానిక్స్/ఫార్మ్ మెకనైజేషన్ నందు నిమగ్నమై వున్న అభివృద్ధి సాధించిన రైతులు,

	ప్రారంభమగు తేది	దరఖాస్తులు చేరుటకు ఆఖరు తేది
1)	1982 జులై 16	1982 జూన్ 8
2)	1982 సెప్టెంబరు 1	1982 జులై 25

'సి' సీరీస్ కోర్సులకు దరఖాస్తు చేయవలసిన విధానం:

దరఖాస్తులను తెల్లకాగితంపై పూర్తి వివరాలు & అనగా పేరు, తండ్రి పేరు, వయస్సు, శాశ్వతపు తపాలా చిరునామా, విద్య, సాంకేతిక అర్హతలు, అనుభవం వగైరాలు వివరాలు తెల్పుతూ, ఇందుకు సంబంధించిన డబ్లు—డివిజనల్ ఆఫీసర్/తాసిల్దారు (ప్రైవేటు అభ్యర్థుల విషయంలో) నుండి ప్రవర్తన సర్టిఫికేటు (Character Certificate) పొంది జతపర్చి సదరు దరఖాస్తులను తాము ప్రవేశమునకు అనర్హులైనా కేంద్రపు డైరక్టర్‌కు పంపవలెను. ఉద్యోగంలో వున్నవారు తమ అధికారుల ద్వారా దరఖాస్తు చేయవలెను పంపుచుండు: సి సీరీస్ కోర్సులకు ఏ విధమైన స్టయిఫండు వుండదు.

గమనిక: (1) హిందీ లేదా ఇంగ్లీషులో మా తపే ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవలెను, (2) ట్రయినింగ్‌కు ఏవిధమైన ఫీజు వసూలు చేయబడదు. ఉచితంగా వివానవతి కల్పించబడును. (3) ప్రభుత్వ డిపార్టుమెంటుల మరియు ప్రైవేటు సంస్థల అవసరమైన వాటిపై ఆధారపడిన మెకనైజేషన్ యోక్క ప్రత్యేక అంశాలపై స్వల్పవ్యవధితో కూడిన 'బి' సీరీస్ కోర్సులు కూడా నిర్వహించబడును. davp 539(35)/82

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna, Phones: 36992, 35867.

ఆంధ్రపత్రిక ఎంప్లాయీస్ యూనియన్ కొత్త కార్యవర్గం

హైదరాబాదు, మే 16:

ఆంధ్రపత్రిక ఎంప్లాయీస్ యూనియన్ హైదరాబాదు శాఖవారు ఈనెల 14 వ తేదీన ఆంధ్రపత్రిక కార్యాలయంలో సమావేశమై 1982 83 వ సంవత్సరం నూతన కార్యవర్గానికి ఈ క్రింది వారిని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ పి. నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు: శ్రీ యు. లు ఎస్. దేశింగరాజు, కె. కృష్ణ. ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎస్. రామదాసు, జాయింటు కార్యదర్శి శ్రీ టి. కుమార్. కోశాధికారి శ్రీ ఎల్. వెంకటేశ్వరు.

ఎన్నికలను అధ్యక్షులు శ్రీ పి. నాగేశ్వరరావు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకని మృతి: ఇద్దరికి గాయాలు

విజయవాడ, మే 16: గన్నవరం సమీపానగల ఆపుటపల్లివద్ద ఒక లారీ ఈ తెల్లవారు జామున రోడ్డు ప్రక్కన గోతిలోనికి పడిపోగా 50 ఏళ్ల వ్యక్తి చనిపోయాడు. డ్రయివరు, మరొక ప్రయాణికుడు గాయపడగా, గన్నవరం ఆసుపత్రిలో చేర్చినట్లు ఇక్కడకు వర్తమానం అందింది. దర్యాప్తు జరుగుతున్నది.

బెంగాల్‌పట్ల వివక్ష లేదు: ప్రణబ్‌ముఖర్జీ ప్రకటన

కలకత్తా, మే 16: ప్రభుత్వ రంగం సంస్థలలో పెట్టుబడులు పెట్టే విషయంలో కేంద్ర ప్రభుత్వం పశ్చిమ బెంగాల్ పట్ల వివక్ష చూపలేదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్‌ముఖర్జీ నేడు ఇక్కడ స్పష్టం చేశారు.

కేంద్రం సహాయం పరిమాణం ప్రతి సంవత్సరం పెరుగుతోందని, అయినా పెట్టుబడితో ప్రణాళికా వ్యయానికి అనుగుణంగా పూర్తి మొత్తాన్ని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం భర్తుపెట్టలేకపోతోందని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిధులను కేంద్ర ప్రభుత్వానికి త్రిప్పి ఇచ్చిందని తాను ఏ సభలోనూ చెప్పలేదని ఆయన అన్నారు. 1977—78 లో పశ్చిమ బెంగాల్ ప్రణాళికా వ్యయం, ప్రణాళికా పెట్టుబడికి సమానంగాలేదని మాత్రం తాను అన్నానని, 1977—78 లో ప్రణాళికా పెట్టుబడి 310—92 కోట్ల రూపాయలు కాగా ప్రణాళికా వ్యయం 269.49 కోట్ల రూపాయలేనని, మిగిలిన సంవత్సరాలలో కూడా ఇదే విధంగా ఉందని తాను వివరించానని ఆయన తెలిపారు.

రవీంద్రవర్మ విమర్శ

పశ్చిమ బెంగాల్‌లో శాంతి, భద్రతల పరిస్థితి పూర్తిగా భగ్నమయిందని, జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రవీంద్ర వర్మ ఆరోపించారు.

క్రిష్ణనగర్ జనతా అభ్యర్థి శ్రీ బాలకాంత మొయిత్రా మాయమవడం చాలా ఆందోళన కలిగించే విషయమని ఆయన అన్నారు.

ప్రక్క గ్రామస్థులవల్ల ప్రాణాలు దక్కిన సోదరులు

వెంకటగిరి, మే 16: నెల్లూరు జిల్లా వెంకటగిరి తాలూకా కుర్నాగుంట గ్రామానికి చెందిన శ్రీయుతులు గుగ్గిళ్ల వెంకటసుబ్బయ్య సుబ్రహ్మణ్యం అనే సోదరుల ప్రాణాలను ప్రక్క గ్రామమైన చెలికంపాడు గ్రామస్థులు కాపాడిన సంఘటన తెలియవచ్చింది.

ఈ నెల 11వ తేదీన ఆ ఇద్దరు అన్నదమ్ములు, కట్టెల బండితోలుకొని వెంకటగిరికి వస్తూండగా ప్రక్క గ్రామమైన చెలికంపాడు గ్రామం సమీపంలో మార్గ మధ్యమున ఆదే గ్రామానికి చెందిన శ్రీయుతులు చిట్టెని అంకయ్య రమణయ్య, అనే వారి బంధువులు కట్టెల బండిని అటకాయించి చుట్టు ముట్టి కట్టెల బండిని తోలుతున్న శ్రీగుగ్గిళ్ల వెంకట సుబ్బయ్యను క్రింద పడవేసి, గుజ్జు కర్రతో కొట్టడం, తరువాత బండి వెనుక భాగమున ఉన్న శ్రీ వెంకట సుబ్బయ్య తమ్ముడు శ్రీ సుబ్రహ్మణ్యంనుకూడా తలమీద కర్రతో కొట్టడం వారు కేకలు వేయడం వారి కేకలను వినిచెలికంపాడు గ్రామస్థులు కొంత మంది పరుగెత్తుకొనిపోయి, కొట్టేవారినిపట్టుకొనిపోయి శ్రీయుతులు వెంకటసుబ్బయ్య, సుబ్రహ్మణ్యం ప్రాణాలుకాపాడటంజరిగిందని. చెలికంపాడు గ్రామస్థులు అన్న దమ్ములను రక్షించి వారిని గుజ్జు కర్రలతో కొట్టిన ఆరుగురిలో ముగ్గురు వ్యక్తులను బంధించి అన్నదమ్ములను ఎడ్ల బండిలోతీసికొనిపోయి పోలీసుస్టేషనులో అప్పగించారు.

ఫిర్యాదు మేరకు వెంకటగిరి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. ఆబ్రహం చెలికంపాడు గ్రామానికి వెళ్లి బంధించబడిన ముగ్గురు కుర్నాగుంట గ్రామస్థులనుపట్టుకొని వారిని కస్టడీలోకి తీసుకున్నారు

తీవ్రంగా గాయపడినసోదరులు శ్రీయుతులు గుగ్గిళ్ల వెంకట సుబ్బయ్య, సుబ్రహ్మణ్యంను చికిత్స నిమిత్తము వెంకటగిరి ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు.

పావెంకటగిరి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. నరసింహారెడ్డి వర్య వేక్షణలో దర్యాప్తు కొనసాగుతున్నది. (ప్ర)

జంట నగరాలలో వనితల సమస్యలు:

పుష్పకవిమానాలగురించి...

ఏ ప్రాంతమైనా కానీయండి "సిటీబసులు అంటేనే పుష్పక విమానాలు" అని అర్థం చేసుకోవాలి. ఇకపోతే జంట నగరాలలో విషయం అడక్కింది. ఎంత మంది ఎక్కినా, ఇంకా ఒకవ్యక్తికి అందులో స్థలం ఉంటుంది. అంత వరకూ బాగానే ఉంది. ఇక అసలు విషయం ఏమిటంటే: బస్సులో యువకులు వెనుకనించి ఎక్కి వెనుకనించి దిగితే గొడవలేదు. కనీసం ఆఫీసు సమయాల్లో రద్దీగా ఉంటుంది కనుక, డ్రైవరు వదంటాడనో, లేదా వనితలు ఎక్కుతున్నారనో, తివ్వని వరగా వెనుక నించి ఎక్కినా, దిగేటప్పుడు ముందు ద్వారం గుండా దిగే "ఛాన్స్" వదులుకోరు మన సమాజంలో యువకులు. డ్రైవరు కాని కండక్టరు కాని గటిగా చెప్పటానికి కూడా లేదు. అలా ఎవరైనా చెప్పినా, వారి మీదకు తిరగవడటం, బస్సు ఆపి అల్లరి చేయడం ఇంకా వీలయితే వారిని కొట్టడానికి సిద్ధపడటం, మనం చూస్తూనే ఉంటాము. కొన్ని సమయాల్లో ఆడవారు పసిపాపలతో ఎక్కుతుంటారు. ఆ చిన్ని పిలల్ని ఎత్తుకొని కిల్పోవడమే బహు కష్టం ఉంటుంది. అటువంటప్పుడు దిగే వనితలకు తప్పనిసరిగా జరిగో, ఒరిగో దారి ఇవ్వటం కాని, ఎక్కడో వెనుకనించి దిగటానికి బదులుగా "పద్మ వ్యూహం"లో అభిమన్యుడిలా" బోజు పెటుకొని సాధ్యమైనంత రానుకుంటూ, పూసుకుంటూ ముందునించే దిగే విధి ఏమవాలి? ఆవశ్యకం చూసే వారికి చెప్పలేనంత అసహ్యంగా ఉంటే, ఇక ఆ అనుభవి చే వారికి ఎలా ఉంటుందో మనం ఆలోచించుకోవచ్చు. ఇది పరిష్కరించ గలిగితే యువతులు ఎంతయినా అదృష్ట వంతులు. సమాజంలో తమ గౌరవాభిమానాలు యువతులు దక్కించుకున్నారనే చెప్పవచ్చు.

జి. సాయికుహరి,
హైదరాబాదు-50029.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

మువలోడికి దసరా పండుగ - తిరుమలం. శ్రీదేవి.
వాడుగు స్తంభాలాట. దేవి 70. మీనా, అంజలి.
టిక్, టిక్, టిక్ - సంధ్య 35, కోవార్క్ 70
పేదరాసి పెద్దమ్మ తల్లి - పంగం
ప్రేమాభిషేకం - బాలాజీ
ఇంట్లో రామయ్య—వీధిలో కృష్ణయ్య - శాంతి, చిత్రాజీ
కేటుగాడు - మదర్సన్ 35
డ్రైవర్ రాముడు - తారకరామ
ప్రేమమూర్తులు. వెంకటేశ, రాజేశ్వర్
విశ్వవిజయం - సంధ్య 70. అలంకార్
డాక్టర్ - సినీయాక్టర్ - సుభాష్.
కృష్ణార్జునులు - మదర్సన్ 70.
కొండవీటిసింహం - బసంత్
బంగారు కాపురం - శారదా
పొట్టేలు పున్నమ్మ - జగత్
బంగారు భూమి - స్వామి
ప్రేమనగర్ - శ్రీ లక్ష్మీటాకీస్
గడసరి అత్త సొగసరి కోడలు - ప్యారడైజ్.
శంకరాభరణం - శోభన
గజదొంగ - శివమహల్

హిందీ:

డయల్ 100 - విక్రాంతి. మనోహర్, సువా 35
యేవాదారహ - రామకృష్ణ 70.
షాకీన్ - పర్‌హీన్ 70
సన్ ఆఫ్ ఇండియా - లత
సవరంగ్ - దిల్‌షాద్
పీర్‌కమల్ - రామకృష్ణ 35
లవ్ స్టోరి - గోకుల్
లాడిస్ - సత్య
ధర్మాత్మ - విజయ
తీస్రీ ఆంఖ్ - ప్రభాత్ 35, ప్రకాశ్.
దేశ్ ప్రేమీ - వెంకటరమణ. సంధ్య 35
జీవన్‌ధారా - రాయల్
అంగూర్ - సవరంగ్.
ఉమ్రావ్ జాన్ - మహేశ్వరి 70
కహీన్ ప్యార్ నా హోజయే - అశోక్
మైన్ అమృత్ మేరా హూఁ - కల్పన
ఖోటే - సత్యం 70
ఏక్ దుజే కేలియే - సైక్లైన్
దహ్‌షత్ - ప్రభాత్ 70
మిస్టీ ప్యాలెస్, వసంత్. అల్కా, శామ్
సాన్ సాన్ - జమ్మూద్
ఖూన్ కిరాడు - సప్న. ఆనంద్ 35.
అహిషా, అంబ. రాజాదిలక్స్, పద్మావతి
అమర్ - మరాడ్
హత్ బడి - ప్రకాశ్
ప్రతిజ్ఞ - సుధాదిలక్స్
వారిస్ - మినర్వా
కభీ కభీ - కిమలి

ఇంగ్లీషు:

డి మాగ్నిఫిసెంట్ సెవెన్ - స్టైల్లింగ్
ఇన్వేషన్ ఆఫ్ ఆస్ట్రో మోన్‌స్టర్ - షహీన్
ది సమ్మర్ ఇమ్ కిల్లర్ - అమరావతి 70
బేటింగ్ బ్యూటీ - లిబర్టీ
ఎయిర్ పోర్ట్ 80 - కోర్
తండర్ బాల్ - పరమేశ్వరి
ది లెగసి - టివోలి
మాడ్ మాక్స్ - సంతోష్ 70
డి 36వ్ చాంబర్ ఆఫ్ షావోలిన్ - శ్రీనివాస 35
ఫిస్ట్ ఆఫ్ ఫ్యురీ - సంగీత్ 70
ప్రెజెన్టీ అండ్ పెర్ఫెక్ట్ - రెడ్‌హౌస్
ది ఈగర్ సాన్ క్షన్ - ప్లాజా
లా సాచ్యూ - డ్రీంలాండ్

ఉదయం సినిమాలు

తెలుగు:

మువలోడికి దసరా పండుగ — కిశోర్ అమరావతి
బాలనాగమ్మ - శాంతి
దేవత - కల్పన
మంచి మనిషి — సంధ్య 35
సీతాకోక చిలుక - వెంకటరమణ
మాంగల్య బలం - శ్రీనివాస 35
టిక్ టిక్ టిక్ - రాజేశ్వర్
పరివర్తన — వెంకటేశ 70
ఇదరు మిత్రులు — కోవార్క్ 70
మోసగాడు — సంధ్య 70
పట్నం మొగుడు.
పలెటూరి పెళాం - మదర్సన్ 70
మంగమ్మ శపథం - సుభాష్
గురు - మనోహర్
ఇంటో రామయ్య—వీధిలో కృష్ణయ్య - లత
మల్లె పందిరి - మదర్సన్ 35
గృహప్రవేశం - అంజలి. సంధ్యం
రాధా మై డార్లింగ్ - దేవి 70. పారడైజ్
జీవన తరంగాలు — సత్యం 70
అతనికంటె ఘనుడు - బసంత్
శ్రీవెంకటేశ్వర మహాత్మ్యం - గోకుల్
వదహా రేళ్ళవయస్సు - విక్రాంతి
శ్రీ కృష్ణ తులాభారం — మీరా
సూపరి మాన్ — శ్రీ లక్ష్మీటాకీస్
డాక్టర్ చక్రవర్తి - అంబ
లక్ష్మణ రేఖ — పద్మావతి
రాధా కల్యాణం - శ్రీదేవి

హిందీ:

తుమ్ హారే లిఏ - పరమేశ్వరి సంగీత్ 70
పఖాడ — రాయల్
జవాబ్ — సవరంగ
జీవన్‌ధారా - ప్రకాశ్
అంగూర్ - మంజు
అప్నా ఖజానా లో - మహేశ్వరి 70
ప్యారా తరానా - సంతోష్ 70
పాయల్ కి ఝంకార్ - దిల్‌షాద్
సన్‌కర్ — పర్‌హీన్ 70
హాంగ్ కాంగ్ — అశోక్
యాహుది — రాజా టాకీస్
అర్మాన్ — సప్న
మంగళసూత్ర — జమ్మూద్
ఉపహార్ - అనంద్

ఇంగ్లీషు:

ప్యాన్సర్ - సంగీత్ (1—45)

ఎలక్ట్రానిక్ ఓటింగ్‌యంత్రం: పక్కర్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 16: ఎన్నికలలో ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రాలను ప్రవేశపెట్టే పూర్తి అధికారం ఎన్నికల సంఘంకు ఉందని ఎన్నికల ప్రధాన కమిషనర్ శ్రీ ఎస్. ఎల్. షక్దర్ చెప్పారు.

ఎన్నికల కార్యక్రమం మొదలుపెట్టిన తరువాత పోలింగ్ అయిన తరువాత ఎన్నికల పిటిషన్ మినహా మారే ఇతర పిటిషన్ కోర్టులు స్వీకరించరాదని సుప్రీంకోర్టు ఇటీవల చెప్పిందన్నారు.

రాజ్యాంగం పరిస్థితి మారినప్పుడు 324 ఆర్టికల్ క్రింద పార్లమెంటు శాసనసభల ఎన్నికలు వ్యయాలాల అజ్మాయిషీ ఎన్నికల సంఘంకు ఉన్నట్లయితే ఎన్నికల సంఘంకు ఉన్నట్లయితే ప్రస్తుతం దట్టం ఎలక్ట్రానిక్ యంత్ర పరికరాలను గురించి ఏమీ పేర్కొనలేదన్నారు. అవి ఉపయోగించ వద్దని కూడా చెప్పలేదన్నారు.

మే 11న జారీచేసిన నోటిఫికేషను ద్వారా శ్రీ షక్దర్ ఆదేశాలు ఇచ్చారు.

బెంగాల్‌లో ఓటరులకు ప్రత్యేక భద్రత

కలకత్తా, మే 16: పశ్చిమ బెంగాలులోని 9 జిల్లాలలో ప్రత్యేక భద్రతా ఏర్పాటులను ప్రభుత్వం సమకూరుస్తున్నదని వోటరులు ఏలాంటి ఇబ్బంది లేకుండా వోటు వేయడానికి వీలుగాతగు ఏర్పాటులు చేస్తున్నారని ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నేడిక్కడ పేర్కొన్నారు.

నాడియా జిల్లాలో 18, 19 తేదీలలో బంద్ పాటించవలసిందిగా నక్సలైటులు పిలుపు యిచ్చిన దృష్ట్యా ఎన్నికల ప్రధాన కమిషనర్ బంద్‌ను చట్ట విరుద్ధమైనదిగా ప్రకటించవలసిందిగా మాచించారు. బంద్‌ని నిషేధించడంవల్ల సమస్య పరిష్కార కాదు వోటరులు వోటులు వేయడాన్ని స్వేచ్ఛగా ఏర్పాటులు చేస్తామని చెప్పారు.

రాష్ట్రం కొరకు 27 పటాలాలకు మారుగా కేంద్రం 21 పటాలాలనే పంపింది కదా అది సరిపోతుందా అని అడిగిన ప్రశ్నకు వాటితో సరిపెట్టుకుంటామని ముఖ్యమంత్రి అన్నారు.

బొగ్గుగనులుండే బుర్దా వన్నే, గిరిజనులు ఉండే ప్రాంతాలలో జార్ఖండ్ ముక్తి మోర్చాతో కాంగ్రెసు (ఐ) చేతులు కలిపిందని, అక్కడ ప్రత్యేక రాష్ట్రం కావాలంటున్నారని అది కీలక ప్రాంతంగా ప్రభుత్వం గుర్తించిందని ముఖ్యమంత్రి చెప్పారు.

సరిహద్దు జిల్లాలోకి ఇంగ్లాదేశీయులు దొంగవోట్లు వేయడానికి అక్రమంగా ప్రవేశించలేదని ముఖ్యమంత్రి అన్నారు.

వివాహాలు

గుత్తి తాలూకా అల్దూనపల్లె వి. ఎం. శ్రీ ఏ. వి. సుబ్బారెడ్డి తమ కుమార్తె చి॥ ల॥ సౌ॥ పద్మావతమ్మ అనే అవనూయమ పత్తికొండ తాలూకా దేవనకొండ గ్రామస్థులు శ్రీ పొట్లపాటి జయరామరెడ్డి కుమారుడు చి॥ శ్రీనివాస రెడ్డికి ఇచ్చి గుత్తిలో ఇటీవల వివాహం జరిపారు. పలువురు బంధు మిత్రులు, అధికారులు, ఆహ్వానితులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

★ ★ ★

గుత్తి వెంకటాంజల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ టి. లక్ష్మీరెడ్డి జ్యేష్ఠ కుమారుడు చి॥ పురుషోత్తమరెడ్డికి పత్తికొండ తాలూకా ఎం. ఆగ్రహారం వాస్తవ్యులు శ్రీ కె. నాగిరెడ్డి ద్వితీయ కుమార్తె చి॥ ల॥ సౌ॥ పుష్పావతమ్మకు వివాహం జరిగింది. శ్రీ లక్ష్మీరెడ్డి తమ ద్వితీయ పుత్రిక చి॥ ల॥ సౌ॥ వెంకట రమణమ్మను గులిమికొండ కొట్టాల గ్రామస్థులు శ్రీ కరూరు నాగిరెడ్డి ద్వితీయ పుత్రుడు చి॥ సోమశేఖరరెడ్డికి ఇచ్చి తమ స్వగృహంలో వివాహం జరిపారు. పలువురు బంధుమిత్రులు వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

★ ★ ★

గుత్తి అభ్యుదయ పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ ఆర్. రామమూర్తి ద్వితీయ కుమార్తె చి॥ సౌ॥ స్వర్ణలతకు కర్నూలు వాస్తవ్యులు శ్రీ కంచి శేషగిరిరావు కుమారుడు చి॥ గురురాజారావుకు సంధ్యాలో వివాహం జరిగింది. అనేకమంది బంధుమిత్రులువచ్చి వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.

★ ★ ★

బురజుపల్లి వాస్తవ్యులు శ్రీ చుక్కిలూరు సోమకొండారెడ్డి జ్యేష్ఠ కుమారుడు చి॥ రాజగోపాలరెడ్డికి శ్రీ వేలూరు లక్ష్మీనారాయణరెడ్డి జ్యేష్ఠ కుమార్తె చి॥ ల॥ సౌ॥ లక్ష్మీ నారాయణమ్మకు తాడిపత్రిలో వివాహం జరిగింది. పలువురు బంధుమిత్రులు వివాహానికి వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

పెండ్లి సంబంధాలు

మీకిక మనోవేదన లేదు. మా బిడ్డలకు వివాహబంధాలు కూర్చుటకు విశ్వాసజ్ఞప్తిస్తూ పూనుకున్నారు. మీఅడ్రసు(వ్రాసిన 35పైసా కవర్ 'క్రాంతిపథ మేట్రిమోనియల్ బ్యూరో' గుంటూరు—1కు పంపి వివరాలు పొందండి. అన్ని కులాలవారూ త్వరపడండి

ఆపరేటర్స్ శిక్షణ

* మంచి ఉద్యోగావకాశాలున్న టెలిగ్రాఫ్ సిగ్నలర్స్, టెలిఫోన్ ఆపరేటర్స్, వైర్‌లెస్ ఆపరేటర్స్ కోర్సులకు రాజమండ్రి, వైజాగ్, కొత్తపేట సెంటర్లలో వెంటనే చేరండి. వివరాలకు రు. 1.50 పంపండి.

I. T. Technology (Recognised)
Near Saraswrthi JN V/ZAG.20

కావలెను

1983బొమ్మల క్యాలెండర్లకు ఆర్డర్లు బుకింగుయుటకు ఏజెంట్లు కావలెను. 50 శాతం కమీషన్. 500 కొత్త డిజైనులు ఆకర్షణీయమైన బోనస్. వివరములు ఉచితం.

Sri Ambaji Fine Arts,
P. B. No. 78. Sivakasi.

ప్రకటన

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, డివిజనల్ ఆఫీసు, మచిలీపట్నం—521001.

శ్రీ కొల్లా శేషగిరిరావుగారి జీవితముపై లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మచిలీపట్నం డివిజన్ వారిచే జారీ చేయబడిన పట్టా నెం. 37233472, 37233473 పోయినట్లు నోటీసు వచ్చినది. ఈ లోపునుండి ఒక నెల లోపల లోగా మాకు ఎట్టి ఆక్షేపణలు రానిచో డూప్లికేటు పాలసీ జారీ చేయబడును.

(సం) సి. సుబ్రహ్మణ్యం,
సీనియర్ డివిజనల్ మేనేజర్.

బహిరంగ వేలము

కాలపరిమితి గడిచినప్పటికివిడిపించనివడ్డులు

(1) మూనిక్‌చంద్ జైన్, పాన్‌బ్రోకర్స్ 12/53—8, తిరుపతిరోడ్డు, పుత్తూరు. P. B L. No.4/79-80వారి తాలూకా కాలపరిమితి గడిచినప్పటికి విడిపించనివడ్డులు 26.11.79 నుండి 25.3.81 వరకు గల వడ్డులు 22.5.82ది ఉదయం 10 గం॥ నుండి 12/53—8, తిరుపతి రోడ్డు పుత్తూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

(2) కె. అమర్‌చంద్ జీవరాజ్ జైన్. పాన్‌బ్రోకర్స్ 3/585 నగిరివీధి వారి తాలూకా కాలపరిమితి గడిచినప్పటికి విడిపించనివడ్డులు 2.3.79 నుండి 5.11.80 తేదీవరకు గల వడ్డులు 23.5.82ది ఉదయంగం. 10 గం॥ నుండి 3/585 నగిరివీధి, శ్రీకాళహస్తిలో బహిరంగముగా వేలము జరుపబడును.

కె.వి.రామకృష్ణారావు
గివర్నమెంటు నియమించినవేలముదారు,
11/268, సంతపేట—నెల్లూరు.

భారత ఆహార సంస్థచే నాసిరకం బియ్యం సేకరణ?

ఏలూరు, మే 16: భ

శ్రీ సుంకర ఉద్ఘాటన:

"శ్రీమతి గాంధి పాలనకు ఎదురుదెబ్బ ఖాయం"

తెనాలి, మే 16: కేరళ, బెంగాల్, హర్యానా హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో జరుగనున్న ఎన్నికలలో శ్రీమతి ఇందిరాగాంధి పరిపాలనకు ఎదురు దెబ్బ తగలటం ఖాయమని, ఇది గమనించినందువల్లనే ఆమె ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోస్తున్నదని ఇక్కడి సమావేశంలోని అమృతలూరులో జరిగిన ఒక బహిరంగసభలో ప్రవంశమ్మా రాష్ట్రలోక్‌దల్ ప్రధానకార్యదర్శి కానమండలి సభ్యులు శ్రీ సుంకర సత్య నారాయణ విమర్శించారు. శ్రీమతి గాంధి ప్రవేశపెట్టాలనుకున్న అధ్యక్ష పాలనావద్దని ఈ ఎన్నికల ఫలితాలపై ఆధారపడి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగుల సంగతి కాని, దారిద్ర్య రేఖకు దిగువనున్న 60శాతం ప్రజల సంగతిగాని, మంచినీటికి కూడా నోచుకోని గ్రామాల సంగతి కాని 35సంవత్సరాలు పట్టించుకోని కాంగ్రెస్ తమ సంక్షేమాన్ని ఎలా సుస్థిరం చేసుకోవాలాఅనే ఆలోచిస్తున్నదని ఆయన నిశితంగా విమర్శించారు.

పేదవాడు మరింత పేదవాడు కావడానికి, రైతులు మరింత రుణగ్రస్తులు కావడానికి, తాతాలుబిర్లాలుబ్లాక్ మార్కెటీర్లు మరింత కోటీశ్వరులు కావడానికి మాత్రం ఇందిరా పాలన ఉపయోగ పడిందని, నూటికి 70 శాతం పేదవారు ఉండగా పేదవారి రాజ్యం రాకపోవడానికి వారిని వంచన చేయగల శక్తి శ్రీమతి గాంధికి ఉండటమే కారణమన్నారు.

రాష్ట్ర లోక్‌దల్ ఉపాధ్యక్షులు శ్రీ హుసేన్‌షరీఫ్‌మాట్లాడుతూ ప్రభుత్వ లెక్కల ప్రకారం జనతా హయాంలోకన్నా ఇందిరా కాంగ్రెస్ పాలనలోనే పారిజనులపైన మహిళల పైన దమనకాండలు ఎక్కువయ్యాయని విమర్శించారు.

రాష్ట్ర లోక్‌దల్ కార్యవర్గ సభ్యులు శ్రీ సోంపల్లి శివరామకృష్ణయ్య అధ్యక్షత వహించారు. డా. కె. సదాశివరావు, డా.కె. వీరయ్య, శ్రీ పై. లక్ష్మీప్రసాద్‌లు ప్రసంగించారు. (కం.)

కుమారి మంజుభార్గవికి ఉప ముఖ్యమంత్రి శ్రీ సి. జగన్నాథరావు మెమొంటోను అందిస్తున్న దృశ్యం.

మంజుభార్గవి నృత్య ప్రదర్శన

త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో ప్రముఖ కూచిపూడినర్తకి, సినీతార కుమారి మంజుభార్గవి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ జగన్నాథరావు మొమెంటోను అందజేసి ఆమె కళా సేవను కొనియాడారు.

డా॥ వెంపటి చిన్నసత్యం శిష్యురాలుగా వ్యవహరించి, విదేశాలలో పర్యటించి కూచిపూడి నృత్యశైలికి పేరు తెచ్చింది కుమారి భార్గవి.

"వందరదారధార" అష్టపది, "నీల మేఘ శరీర" తరంగం, పల్లెంపై శిల్పిని క్రొత్త భంగిమలో నృత్యం, నవాక్షరి, బ్రహ్మేంద్రుల "మానస సంచరరే బ్రహ్మణి" కీర్తనకు కుమారి మంజుభార్గవి చక్కగా అభినయంచట్టింది.

కుమారి సుభాషిణి "బృందావన నిలయే", "కొలువైతివా" అనే కీర్తనలకు నృత్యం చేసింది.

గురుమహాంకాళి మోహన్ నటువాంగం, శ్రీమతి కనకదుర్గ గాత్రం, ఎం. ఎస్. ఫణి మృదంగం, జి. ఎస్. శర్మ వయలిను, జి. స్వామి వేణువు, ప్రదర్శనకు శోభను సమకూర్చాయి.

'శ్రీకృష్ణరాయ బారం'

సనత్‌నగర్ సాంస్కృతిక సంఘం, నటరాజ సాంస్కృతిక కళాసమితి, నటసమాజ్ హైదరాబాదు సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి వేంకటకవుల ప్రసిద్ధ పౌరాణిక నాటకం "శ్రీకృష్ణరాయబారము"ను రవీంద్ర భారతిలో ప్రదర్శించారు. ఏదో కారణాలవల్ల పద్యాలను తగ్గించి ప్రదర్శించడం ఈమధ్య వారుక అయింది. అయితే శ్రీ కోకా రాఘవరావుబృందం మాత్రం ఆద్యంతం నాటకాన్ని ప్రదర్శించారు. శ్రావ్యంగా పద్యపఠనంచేశారు. నూతన ఆహార్యము, రంగాలంకరణ అకర్షణీయంగా ఉన్నాయి.

శ్రీ కోకా రాఘవరావు శ్రీకృష్ణ పాత్రలో. శ్రీమతి పార్వతి ద్రౌపదిగా రాణించారు. శ్రీ యు తు లు టి. వి. సుబ్బారావు విమ్మగడ్డ వాణేశ్వరరావు, కే. నాగభూషణం, కే. వి. రమణరావు, ప్రభాకరరావు, పార్థసారథి, మాధవ పెద్ది వాణేశ్వరరావు వారి వారి పాత్రలకు జీవంపోశారు.

—వాసు

మే 31న రైతుల ప్రదర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 16: ప్రభుత్వ వాగ్దాన భంగాలను నిరసిస్తూ, మే 31వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా తాలూకా కార్యాలయాల ఎదుట ప్రదర్శనలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి చేసింది.

సంఘ కార్యవర్గ సమావేశం శ్రీ ఉద్దరాజు రామం అధ్యక్షతన జరిగింది.

10 ఎకరాల మెట్ట, 5ఎకరాల మాగాణి గల సన్నకారు రైతాంగానికి కిస్తు మినహాయింపుపై చట్టాలు చేయబడినా, అది సక్రమంగా అమలు జరగడం లేదని, సన్నకారు రైతులకు వాస్తవాదీన కమతాలను వెంటనే రికార్డు చేసి, కిస్తు మినహాయింపును అమలు జరపాలని సమావేశం కోరింది.

అనిశ్చిత జలాధారాలను పునఃపరిశీలనజరిపి, 8 మాసాలైనా గ్యారంటీ నీరు సరఫరా చేయలేని చెరువుల క్రింద కిస్తు రెట్టింపు చేయడన్న చట్టం నిబంధనలనుఅమలు పరచాలని, పట్టా జాప్యం లేకుండా రైతాంగానికి పాస్ పుస్తకాలు ఇవ్వాలని, రుణాలు చెల్లింపుల కాలపరిమితిని సవరించి ప్రకృతి వైపరీత్యాల సంభవించిన సంవత్సరాలకు వడ్డీ మాఫీ, అవసరాధవు వడ్డీ మాఫీ మొదలగు వాగ్దానాలను ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని, దోమకాటుకు గురయి, వంట మ్మవడిన వారికి కిస్తు మాఫీ, వడ్డీ మాఫీ సౌకర్యం కలిగించి, తిరిగి వ్యవసాయం సాగించడానికి రుణ సౌకర్యం కలిగించాలని, మద్దతుధరలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, బకాయిలుకూడా చెల్లించబడేట్లు చూడాలని కోరుతూ సమావేశం తీర్మానించింది.

విపరీత జాప్యాలవలన అంతు లేకుండా పెరిగిపోతున్న సాగర్, పోచంపాడు, తుంగభద్ర, జూరాల, వంశధార, పోచుకోల నిర్మాణాలను సత్వరమే పూర్తి చేయాలని, శ్రీశైలం కుడి, ఎడమ కాలువలు పోలవరం, ఇచ్చంపల్లి, భీమా ప్రాజెక్టులను5—10 సంవత్సరాలలో పూర్తి చేసే విధంగా పథకాలు రూపొందించి, అమలు చేయాలని, అక్రమంగా సమూలు చేయబడుతున్న విద్యుత్ మీటర్ ఛార్జీలు కనీస ఛార్జీలు, సర్ ఛార్జీలు రద్దు చేయాలని రైతు సంఘం కోరింది.

మంచినీటి సమస్య పరిష్కారానికి సౌరశక్తి

మంచినీటి సమస్యతో బాధ పడుతున్న గ్రామాలెన్నో మన దేశంలో ఉన్నాయి. అసలు వాడకానికి కూడా నీరు అందని గ్రామాలు కొన్ని ఉంటే ఉన్ననీరు కాస్తా ఉప్పు నీరు కావడంతో గుక్కెడు మంచినీటికోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవలసి వస్తున్న గ్రామాలు అనేకం దేశంలో ఉన్నాయి.

అలాంటి ఉప్పు నీటి గ్రామాలకు వర ప్రసాదంగా సౌరశక్తి ఆధారంతో ఉప్పు నీటిని త్రాగడానికి వనికి వచ్చే విధంగా తయారు చేసే యంత్ర పరికరాన్ని బెంగుళూరులోని పరిశోధన సంస్థవారు రూపొందించారు.

మెకానికల్ ఇంజనీరింగ్ శాఖవారు రూపొందించిన ఈ పరికరం సౌరశక్తి వాడకం ద్వారా ఉప్పు నీటిని త్రాగడానికి యోగ్యమైనదిగా తయారు చేస్తుంది.

సూర్యుడికి మబ్బులు అడ్డం రాకుండే ఉండే మామూలు రోజులలో చదరపు మీటరుకు మూడు లీటరుల త్రాగు నీరు లభిస్తుంది. ఆకాశం మేఘావృతమై ఉంటే 1.51 లీటరులు మాత్రమే వస్తాయి అని అంచనా.

కలప, గాజు పలక, గాల్వనైజు చేసిన ఇనుప రేకులు, గోనె గుడ్డ దీనికి కావలసిన పరికరాలు.

దగ్గరలో మంచినీటి వనరులు లేనిచోట, నాటి భూములలో నీరు ఉప్పగా ఉన్నచోట ఇది ఆచరణమన్నారు.

బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలలో అవకతవకలు

విశాఖపట్నం, మే 16: విశాఖపట్నం నగరంలో కులానికి సంబంధించి బోగస్ సర్టిఫికెట్ల వ్యవహారం బయటకు తీయడానికి సీ.బి.ఐ. దర్యాప్తు జరిపించాలని కేంద్ర హోం మంత్రిని ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ షెడ్యూల్డ్ తెగల సంఘం కోరింది.

విశాఖపట్నంలోని కొందరు ఏజెంటుల ద్వారా కొందరు కులాలకు సంబంధించిన బోగస్ సర్టిఫికెట్ సంపాదిస్తున్నారని సంఘం అధ్యక్షుడు జెంబిమెన్ విమర్శించారు.

ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజిలో దాఖలు చేసిన కొండకాపు సర్టిఫికేట్‌లు అలాంటివే నన్నారు.

ఈ ఏజెంటుల కార్యకలాపాలు కొనసాగితే వంత వరకు గిరిజనులెవరికీ అవకాశం ఉండదన్నారు.

విశాఖపట్నం హిందుస్థాన్ షిప్ యార్డు వారికి ఇటీవల పంపిన ఎస్.టి. అభ్యర్థుల జాబితా చూస్తే అసలయిన వారికెవరికీ ఉద్యోగం రాదని తేలుతుందన్నారు.

ఈ లేఖ నకలును ముఖ్యమంత్రికి, గిరిజన సంక్షేమ మంత్రికి పంపడం జరిగిందని శ్రీ జెంబిమెన్ చెప్పారు.

గ్రామ సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమం

హైదరాబాదు, మే 16: కొత్తగా గ్రామపంచాయితీల సర్పంచ్‌లుగా ఎన్నికైనవారికి పంచాయితీ పాలన, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో శర్వీదు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ శిక్షణ కార్యక్రమం నడపడం కోసం ప్రతి జిల్లా పరిషత్‌కు అయిదేసి వేల రూపాయల చొప్పున లక్ష వరకేం రూపాయలను ప్రభుత్వం విడుదల చేసింది.

యుగోస్లావియా నూతన అధ్యక్షుడు స్టాంబోలిక్

బెల్‌గ్రేడ్, మే 16

యుగోస్లావియా నూతన అధ్యక్షులుగా శ్రీ పీటర్ స్టాంబోలిక్ ఎన్నికయ్యారు. ఈయన ఏడాదిపాటు పదవిలో వుంటారు.

అధికార భాషగా తమిళం అమలు: సినారే పరిశీలన

మద్రాసు, మే 16: ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘాధ్యక్షుడు డా॥ సి. నారాయణరెడ్డి తమిళనాడులో మూడు రోజులు పర్యటించారు. ఈ పర్యటనలో ఆయన తమిళనాడు పాలనా యంత్రాంగంలో అన్ని స్థాయిలలో అధికార భాష తమిళం అమలు తీరును గురించి పరిశీలించారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి రామచంద్రన్, ఆయన మంత్రి వర్గ సభ్యులు అధికార పైళ్లమీద తమిళంలోనే వ్రాయడాన్ని డా సి నా రె ప్రశంసించారు. తమిళనాడులో అధికార భాష పూర్తిగా అమలు పరచేందుకు మూడేండ్ల పరిశోధన కార్యక్రమం ఏర్పాటు చేయవలసిందని ఆయన అన్నారు.

తమిళనాడును మార్గ దర్శకంగా తీసుకుని అధికారభాష అమలుకు ఆంధ్రప్రదేశ్ ఉత్తేజకం కావాలని తన అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ముడిఇనుముకొనుగోలు ధర పెంపు: జపానుతో భారత్ ఒప్పందం

న్యూఢిల్లీ, మే 16: విశాఖపట్నం, మద్రాసు నౌకాశ్రయాల నుండి జపానుకి ఎగుమతి అవుతున్న ముడిఇనుము కొనుగోలు ధర 16 శాతం పెంచడానికి భారత దేశం జపానుదేశాన్ని ఒప్పించింది. ఈ ఒప్పందం ప్రకారం రూ 1575 కోట్లు వ్యాపారం సాగుతుంది మద్రాసు ఆక్షటర్ హార్బరును లోతుచేసే విషయం ఈ రెండుదేశాలు ప్రస్తుతానికి వాయిదా వేశాయి మరో 2, 3 నెలలు పోయిన తరువాత తిరిగి తోడిఉం జరుగుతుంది.

ఈ రోజు రాత్రి 9-30 గంటలకు ఆకాశవాణి, వివిధభారతి హైదరాబాదు/ విజయవాడ కేంద్రాలలో కర్లపాలెం హనుమంతరావు రచించిన "భద్రం" నాటిక వినండి.



ఆప్కోవారి వివాహము మరియు వేసవికాల కానుక

మీకు నచ్చిన చేనేతల మీద ఆప్కో షోరూముల వద్ద అతి తక్కువ ధరలలో 40 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది

చేనేతలను ప్రోత్సహించండి
ఆప్కో చేనేతలు కొనండి



వనితలకి మంచి అవకాశం!

జంట నగరాలలో

వనితల సమస్యలు

హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో వనితా లోకం ఎన్నో రకాల సమస్యలు ఎదురుకొంటోంది.

వీటిని నలుగురి దృష్టికి తీసుకువస్తే, అవి పరిష్కారం అయ్యే అవకాశాలు అధికం అవుతాయి.

ఇప్పటికే ఆంధ్రపత్రికలో వనితావాణి, విద్యారంగం —వేటి సమస్య, నూతన సమస్య వంటి శీర్షికల ద్వారా ఎన్నో రకాల సమస్యలకి పర్యవేక్షకులు ఏర్పాటు చేశాము.

దాదాపు ఇరవయ్యి లక్షల జనాభా గల జంట నగరాలలో నివసించే వనితల కోసం ఒక ప్రత్యేకమైన శీర్షిక ప్రారంభిస్తే బాగా ఉంటుందని **జంట నగరాలలో వనితాలోకం సమస్యలు** అన్న శీర్షికని మొదలు పెట్టాము.

ఈ కొత్త శీర్షిక హైదరాబాదు, సికింద్రాబాదులలో నివసించే వనితలకి మాత్రం పరిమితం అయి ఉంటుంది.

జంట నగరాలలో వనితలు ఎన్నో సమస్యలు ఎదురుకుంటున్నారు.

ఏ సమస్యని గురించి అయినా వారే వనితలు తమకు తోచినది రాసి పంపాలని మా కోరిక.

రచనలు 500 నుంచి 1000 అక్షరాల దాకా ఉంటే బాగా ఉంటుంది. ఇంతకు మించిన వాటిని వెయ్యటం కష్టం.

రాజధానిలోని వనితా లోకం ఈ కొత్త శీర్షికలో ఉత్సాహంతో పాలుగొని దానిని విజయవంతం చేయగలరని ఆశిస్తున్నాము.

ప్రచురించిన ప్రతి రచనకీ రూ. 20 ల పారితోషికం పంపుతాము.

రచయిత్రులు తమ రచనలతో పాటు ఫోటోలు కూడా పంపితే రచనలతో బాటు వాటిని వెయ్యగలము. ఫోటోకి వెనుక రచయిత్రి సంతకం ఉండాలి.

నిబంధనలు:

★ రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే, కాగితానికి ఒక వంపు మాత్రమే పిరాతో రాసి ఉండాలి.

★ రచనలు సంపాదకుడు, ఆంధ్రపత్రిక, బషీర్‌బాగ్, హైదరాబాదు—29కి పంపాలి. వ్యక్తుల పేర పంపరాదు.

★ రచనలతో బాటు తమ స్వంత చిరునామా, ఫోను నెంబరు పోస్టేజీ కలిగిన కవరును జతపరచినవారికి ప్రచురణకి స్వీకరించబడని రచనలూ, ఫోటోలు తిప్పి పంపగలము.

★ మీది నిర్ణయము సంపాదకులదే. ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపటానికి వీలు ఉండదు.

★ రచనల పంపే కవరు మీద స్పష్టంగా "జంట నగరాలలో వనితాలోకం సమస్యలు" అని రాసి ఉండాలి.

★ ప్రతి రచనతోనూ ఈ క్రింది కూపను జతపరచాలి. కూపను జతపరచని రచనలు ప్రచురణకి పరిశీలించడం జరుగదు. వాత ప్రతిపాద వంతుగా రచయిత్రి పేరు, పూర్తి చిరునామా రాసి ఉండాలి.

పేరు _____

పూర్తి చిరునామా _____

_____

_____

_____

రా. వ. న.

23rd national awards

23 వ జాతీయ బహుమతులు

పుస్తకములు మరియు ఇతర ప్రచురణలను డిజైన్ చేయుటలో మరియు ప్రింటింగు చేయుటలో మంచి ప్రావీణ్యత గలవాటికి ఇవ్వబడుతున్నాయి

ప్రింటింగు, పబ్లిసిటీ మరియు ప్రదర్శన పనులకు సంబంధించి అన్ని అంశాలు చేరివున్న 60 కంటె మించిన క్యాటగిరీల పనులకు అవార్డులు ఇవ్వబడతాయి. అదే ఎంట్రీకింద ప్రింటర్లకు, డిజైనర్లకు మరియు ప్రచురణ కర్తలకు విడివిడిగా బహుమతులు ఇవ్వబడుతాయి. ప్రతి క్యాటగిరీలో మూడు అవార్డులు వుంటాయి - మొదటి బహుమతి, రెండవ బహుమతి మరియు సర్టిఫికేట్ ఆఫ్ మెరిట్.

1981 జనవరి 1 నుండి డిసెంబరు 31 వరకు పూర్తిఅయిన ప్రొడక్షన్స్ అర్హత కలిగివున్నవి.

ఎంట్రీలు చేరుటకు ఆఖరు తేదీ: 1982 జూన్ 30

మంచి ప్రావీణ్యతగల ప్రింటింగు మరియు డిజైనింగుకొరకు ఇవ్వబడే 23 వ జాతీయ అవార్డుల కొరకు ప్రింటర్లు, ప్రచురణకర్తలు, మెటల్ ప్రింటర్లు, అడ్వర్‌టైజింగు ఏజన్సీలు, ఆర్టు స్టూడియోలు వగైరా తమ ఎంట్రీలను పంపుకొనవలసినదిగా కోరబడుచున్నారు

అరాలకు మరియు ఫారములకొరకు వీరికి వ్రాయండి

The Directorate of Advertising & Visual Publicity
(Attention: శ్రీ. ఎం. ఎస్. బోహర్, ప్రొడక్షన్ మేనేజర్)
3 వ అంతస్తు, పి టి ఐ బిల్డింగ్, పార్లమెంట్ స్ట్రీట్, న్యూఢిల్లీ-110001

davp 82/57

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. వైశాఖ బ. నవమి: సోమవారం

1982 వ సం, మే 17, సోమవారం, నవమి : రా. 11.31, శత : రా. 9.52, శే. వర్జ్యం: 5.59 వరకు, తె. 4.21 ల

1982 వ సం. మే 18, మంగళవారం, దశమి : రా. 11.00, పూ.భా. : రా. 10.07, శే.వ : 5.57 వరకు —

దినఫలం

17-5-1982 సోమవారం

శక సం. 1904 వైశాఖం- 27

* మేషం : ప్రసిద్ధమైన వ్యవహారంలో మీకు అనుకూలత చేకూరగల దినం, అధికారులసహాయం అపేక్షించవలసినదినం, ఆదాయానికి ఏ మాత్రం లోపంలేదు.
* వృషభం: సాధ్యమైనంతలో,ప్రతి వ్యవహారంలో ఈ దినం జాగ్రత్త వహించాలి. ఏవోగొడవలు రానున్నవి. చుట్టుప్రక్కలవారి విషయంలోకూడా జాగ్రత్తగాఉండాలి.
* మిధునం : మేలైనదినం, ఆదాయం సమకూడేదినం, నాల్గువిధాల నూతనావకాశాలు లభించగలవు, గ్రహించండి. బిందువులు అనుకోకుండా యింటికి రాగలవు.
* కర్కాటకం : వ్యవహారం ఏమయినాఉంటే సామరస్యంగా పరిష్కారం కాగలదు, కోర్టువ్యవహారాలుంటే,భయపడనవసరం లేదు, మిత్రవర్గసహాయం అందుకోవచ్చు.
* సింహం : ఎలాగైనా మీకు అనుకూలదినమే. చాలదినాలుగా నిలచిన పనులు సుకరంగా ఈదినాన సమాప్తి కానున్నవి. సాయంకాలానికి ఒకానొక వ్యవహారం అనుకూలం.
* కన్య: ఉద్యోగవృత్తులందు శ్రమాధిక్యత కనిపిస్తుంది. అందవలసినఅనుకూలవార్తలు అందవు, అందువలన నిరాశ ఏర్పడుతుంది. అధికారులను గమనించి నడుచుకోవాలి.
* తుల : వ్యాపారవిస్తరణ కార్యక్రమం, నిదానంగా అమలుచేయాలి. ఏమంతసుకరం అయిన దినంకాదు, అందవలసిన ధనంకూడా సమయానికి అందదు.
* వృశ్చికం : నాలుగువిధాల ప్రయత్నాలు ఉంటాయేగాని, ఏదీ కలసిరాదు. ధనం చేతికందేమార్గంలేదు. అధికంగా ఖర్చులు పైనపడుతాయి.
* ధనుస్సు : మీకుబాగా హితంచెప్పేవారు యింటికిరానున్నారు. వారి సలహాలనుపాటించి మీ కు గల వ్యవహారంలో విజయం సాధించండి.
* మకరం : ఆరోగ్యంలో శ్రద్ధ వహించవలసినదినం. వస్తువాహనాలు కొనుగోలుచేసే ప్రయత్నం ఏవిధంగా సుకరంగాదు. ఆలోచనలు కొనసాగిరావు.
* కుంభం : ధనాదాయమున్నది. చాలదినాలుగా చేతికిరానిధనం, యీదినం అందటం, మీ అవసరాలుతీరటం, విలువగలవస్తువులు సేకరించటం గమనిస్తారు.
* మీనం : కళా కాలక్షేపాదులలో కొందరు, రాజకీయ వ్యవహారాలలో కొందరు, సభాకార్యక్రమంలోపాల్గొనటంలో కొందరు దినంవ్యయిస్తారు. ఆరోగ్యలోపంలేకుండా చూచుకోవాలి.

-విద్వాన్‌కోటునత్యరంగయ్యశాస్త్రి

మా ఊరినుండి

మీరంది మా ఊరినుండి పంపిన వారందరికీ ఒకనెలరోజులపాటు ఆంధ్రపత్రిక పంపుతాము. సౌకర్యాన్ని బట్టి విజయవాడ, హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపుతాము. ఈ సమస్య పోస్టు కార్డులపై మాత్రమే వ్రాసి పంపాలి.)

ఇల్లూరుకొత్తపేట

ఇక్కడ 5000 మంది జనం ఉంటారు. మాకు నీటికొరత అధికంగా ఉంది.

సి. రామమూర్తి, ఇ. కొత్తపేట, బనగానపల్లి తాలూకా (కర్నూలు) 518186

అచ్చమ్మపేట

మాఊరికి సరయిన రోడ్‌లు లేవు. పులిపాటి పూర్ణచంద్రరావు, అచ్చమ్మపేట, సత్తెనపల్లి తాలూకా (గుంటూరు)

తిమ్మంపేట

మా ఊరికి కరెంటులేదు.

కె. యాదగిరి, తిమ్మంపేట, కోమటిపెల్లి పోస్టు, మహబూబాబాదు తాలూకా (వరంగల్)

యుద్ధకాండ

యామిజోల పద్మనాభస్వామి

5వ సర్గ

నమౌదుఃఖం ప్రియామాశే
నమౌదుఃఖం హృతేతివా
ఏతదేవా నుశోచామి
వయోఽస్యా హ్యతివర్తతే 5

నాప్రియురాలు నన్నెరబాసి ఎక్కడో దూరంగా ఉందనిగానీ, ఎవడో ఎత్తుకుపోయాడనిగానీ నాకు విచారంలేదు. ఆమె పాలపొంగువంటి వయస్సు నిరర్థకంగా అయిపోతూందే అని బాధపడుతున్నానోయీ !

వాహివాత ! యతఃకాంతా
తాంస్పృష్టా మామపిస్పృశ
త్వయిమేగాత్ర సంస్పర్శః
చంద్రేదృష్టి సమాగమః 6

వాయువా ! నా ప్రియురాలున్న చోట నుంచి చక్కగావీచు. ఆమెనుస్పృశించి నన్ను స్పృశించు. జాబిలినిచూచి ఆ చల్లదనంకనులు అనుభవించినట్టు నా ప్రియురాలి నెమ్మేను స్పృశించివచ్చిన నీ విషయమైనాకు అలాటి ఆనందం కలుగుతుంది.

తన్మేదహ తిగాత్రాణి
విషంహీత మివాశయే
హానాథేతి ప్రియాసామాం
హ్రియమాణా యదబ్రవీత్ 7

ఆ పీడుడు ఎత్తుకుని పోతూన్నపుడు నాథా! నాథా! అని నన్ను ఆక్రోశించి పిలిచినమాట త్రాగిన విషంలాగా నా హృదయాన్నీ, అవయవాలనూ మండబెట్టుతూంది.

(నేను భర్తనుకనుక తనకువచ్చిన ఆపదనుంచి కాపాడుతానని మనసా నమ్మి నన్నుద్దేశించికేక పెట్టిఉంటుంది. ఆ ఫిలుపు విషంత్రాగినవాగుండెల్లో మంట పెట్టినట్టు నా అవయవాలను కాల్చుతూంది అనడం తాత్కాలికంగా రాముడు తన అసమర్థతను వ్యక్తం చేస్తూన్నట్టు గ్రహించాలి.)

తద్వియోగేం దనవత
తచ్చింతా విపులార్చిషా
రాత్రిందివం శరీరం
మేదహ్యతే మదనాగ్నినా 8

ఆమె యెడబాటు ఎండుకర్రెలయి, ఆ విచారము పెనుమంటగా మన్మథాగ్ని రేయింబవళ్లు నా శరీరాన్ని కాల్చుతూంది.

(సశేషం)

ఆయుర్వేద సుభాషితాలు

(గత సంచిత తరువాయి)

రేణుకా తుకలు... శీతా
భర్జా కండూతి పారిణీ।
తృష్ణా దాహ విషఘ్నవ
ముఖ వైమల్యకారిణీ॥
(రాజనిఘంటు)

రేణుకలు కారంగాయుంటాయి. వలవ చేస్తాయి. గజ్జి, దురద, దప్పి, శరీరంలో మంట, విషం వీనిని పోగొడుతాయి, నోటికి రేటదనాన్ని కలిగిస్తాయి.

తగరం స్యాత్కషాయోష్ణం
స్నిగ్ధం దోషత్రయ ప్రణుత్।
దృక్ శీర్షవిష దోషఘ్నం
భూతాపస్మార నాశనమ్॥
(ధన్వంతరి నిఘంటు)

గంధి తగరము—వగరుగా యుంటుంది. వేడి చేస్తుంది, శరీరానికి నునుపుదనాన్ని కలిగిస్తుంది, మూడు దోషాలనూ తగ్గిస్తుంది, కండ్లు, శిరస్సు దీనికిసంబంధించిన రోగాలు, విష దోషం, భూతదోషం, మూర్ఛ వీనిని పోగొడుతుంది.

దమనస్సు వరస్తిక్తో
హృద్యోవృష్యః సుగంధికః।
గ్రహాణి విషకుష్ఠాస్ర
క్లేదకం దూర్తి దోషజిత్॥
(భావ ప్రకాశము)

దమనము... వగరు, చేదు రసాలుగలది, హృదయానికి మేలు చేస్తుంది, మగతనాన్ని పెంచుతుంది, సుగంధంగలది, చాల రోజులుగా బాధించు విరేచనాలు, విష దోషం, కుష్ఠం, రక్త దోషం, కురుపులు మొదలగు వాటిలో వచ్చుదనం, దురద, వీనిని పోగొడుతుంది, మూడు దోషాలనూ హరిస్తుంది.

(సశేషం)

— ఆయుర్వేద శిరోమణి
శ్రీ రాజరాజేశ్వరశర్మ, విజయవాడ

వేమన్న వాదం

సంకలనం : వ్యాఖ్యాత డా. ఎన్. గోపి, వంపదకులు : చేబ్రోలు రామారావు, ప్రతులకు : హైదరాబాద్‌బుక్‌ట్రస్టు 10—1—17/2, ఫస్ట్‌ఫ్లోర్, శ్యామ్‌నగర్, హైదరాబాద్ — 500004. డెమ్మీసైజు 130 పుటలు. వెల : 5 రూపాయలు.

శ్రీ చేబ్రోలు రామారావు రచించిన 'వేమన్న ఆదర్శం'లో ఈ పుస్తకం ప్రారంభమవుతుంది.

"17వ శతాబ్దం సామాజిక పరిస్థితులను వేమన్నసమూలంగా అర్థం చేసుకున్నాడని చెప్పలేం. గొప్ప సేవ తారతమ్యాలు అర్థం చేసుకోగలిగాడుగాని నాటి వెనకాలఉన్న ఆర్థిక వ్యవస్థ లోతుపాతులు తెలుసుకోవటానికి వేమన్న ఆర్థికశాస్త్రవేత్తకాదు."అని రామారావుగారు ఒక పేరా ప్రారంభించి "శ్రమశక్తిలోనే సర్వమూ ఉన్నది అనేంత నిశితపరిశీలన చెయ్యగలిగిన వేమన్న మామూలు కవికాడు, తన కాలపు చట్రంలో ఇమడని గొప్పకవి" అని ఆ పేరాను ముగించారు.

"వేమన్న పద్యాలలో ప్రసిద్ధమైన ఆటవెలదులలోఈనాటి పరిస్థితులలోనూపూర్తిగా కాలదోషం పట్టలేదు అనుకున్న వాటిని కొన్నిటిని ఏరి తెలుగు పాఠకులకు పరిచయం చెయ్యటమే మా ఉద్దేశం" అని సంపాదకుల వారన్నారు.

వేమన పద్యాలను తెలుగు పాఠకులకు పరిచయం చేయదమా ! ? సాహిత్య జ్ఞానం లేని సామాన్యులకు గూడా తెలిసిన 'ప్రజాకవి' అని గదా వేమనకు పేరు! వీరు'ఏరిన' శైవవైష్ణవ ద్వేషాలకు సంబంధించిన వేమన పద్యాలు ఈనాటి పరిస్థితులలోనూ పనికొస్తాయన్న మాట !!

'వేమన పద్యాల నేపథ్యం' అనే శీర్షికతో 18 పేజీల ఉపోద్ఘాతాన్ని వ్యాఖ్యాన కర్త రచించారు.

"నిజానికి వేమన పద్యాలకు వ్యాఖ్యానం అవసరంలేదు" అనే వాక్యంతో ఇదిప్రారంభమవుతుంది. ఇది సత్యం.అయితే ఈ వ్యాఖ్యాత తన మాటను తానేకాదనుకొని 118పద్యాలకు వ్యాఖ్యానం వ్రాయ ప్రయత్నించారు.

"వేళ్యాలోలుడిగా, యోగిగా, బ్రాహ్మణ ద్వేషిగా వేమన్నను చిత్రించే కొన్ని పద్యాలకు వ్యాఖ్యానాలు రాసి వేమన్న వ్యక్తిత్వ చిత్రాన్ని చీకాకు పరిచారు" అని వ్యాఖ్యాత బాధపడ్డారు. ఎవరి అభిరుచిని బట్టి వారు వేమన పద్యాలకు వ్యాఖ్యానం వ్రాసి ఉండవచ్చు. ఉదాహరణకు ఈ వ్యాఖ్యానకర్త కూడా వేమన్న వ్యక్తిత్వ చిత్రాన్ని చీకాకుపరచిన వారిలో ఒకరని ఈ పుస్తకం చదివిన వారికి అనిపిస్తుంది.

వేమనజీవితాన్నివ్యాఖ్యాతపూహించివ్రాశారు. ఇది ఒక పరిశోధకుడు వ్రాశాడంటే నమ్మడం కష్టం. "వేమన రెడ్డా ? కాపా ? రాయలసీమలో రెండూ ఒకటేనా ! అనే చర్చ ఫక్తు నవనరం !" అని వ్రాశారు. ఒక కవి రచనలను పరిశీలించేటప్పుడు, జాతి కుల మత విషయాలను గూడా పరిగణలో తీసుకోవాలనే వంగతి ఈ 'డాక్టరు' గారికి తెలియదంటే ఎవరూ నమ్మరు.

వ్యాఖ్యాత వివరించిన విషయాలు చాల వరకు వేమన 17వ శతాబ్దంలోవాడని చెప్పడానికి మాత్రం పనికివస్తాయి. దానిని సమర్థించుకోవడానికి 19వ శతాబ్దారంభంలో వ్రాయబడిన కాశీయాత్ర చరిత్రమదుహరించారు. ఇది నిరుపయోగం.

పేజీకి ఒక పద్యం, దానికిచిన్న వ్యాఖ్యానం— ఇదీ వరస—చాలా పేజీల్లో సగంవరకుమాత్రం విషయం ఉంది.మిగితా అంతా ఖాళీగాకనబడుతుంది. కరువు రోజుల్లో మనుషులాంటి పేద దేశాల్లో 'ప్రజాకవులు'సు గూర్చి వ్రాసే వాళ్ళు ఇలా కాగితాన్ని దుబారా చెయ్యడం బాధాకరంగా ఉంటుంది.

వీరి వ్యాఖ్యానంలో ఉన్నవి చాలా వరకు తాత్పర్యాలే. అధికంగా వీరు వ్రాసినవన్నీ అప్రస్తుతం అనిపిస్తాయి. వ్యాఖ్యాన కర్త మాటల్లో చెప్పాలంటే "చిలుక పలుకులు" లాగా ఉన్నవే తప్ప విశేషమేమిలేదు.

"అరయ తరమ కల్లలాడెడు వారిండ్ల
వెదలకేల లక్ష్మి విశ్రమించు"

అనే పద్యానికి "కలిమి కలిగిన వానికి కరుణకూడ ఉండాలి. అర్థిని రేపురా మాపురా అనితప్పించుకునేవాడు,ఇనప్పెట్టెలో డబ్బున్నా ఎప్పుడూ అబద్ధాలాడి, బీద అరవులు అరిచే వాడు నిజంగానే దరిద్రుడవుతాడు." అని వ్యాఖ్యానం. కవి చెప్పని విషయాలను గూర్చి అధికంగా ఆలోచించి, చివరకు గురికి బెత్తెడు ఎడంగావ్యాఖ్యానించడం ఇక్కడకనబడుతుంది.

"మాల వానినేల మరి మరి నిందింప'

వైదలైన పద్యాలు వ్యాఖ్యానం వ్రాయూ "మాట రాస్త్రేరాజేమాల"అన్నారు—వేమన్నకు మాలఅ మీద ఎంత గౌరవం ఉందో—

"మాలకన్నియలకు మంచి రూపంబున్న
ముప్పెనే త్రెతంకు పట్టినాడు
కాని పనులు చేయ ఘనులాసపడుదురా?"

అనే పద్యమే చెబులోంది.

ఈ పుస్తకాన్నిబట్టి వేమన్నకు ఏవాదమూ లేదని స్పష్టమవుతోంది.

— భారతి.

ప్రథమ సోషలిస్టు దేశంలో పర్యటన—పరిశీలన

రచన: చుక్కపల్లి పిచ్చయ్య, వెల: ఒ రూపాయి, ప్రచురణ: నవజీవన్ బుక్‌లింక్స్, ఏలూరు రోడ్, విజయవాడ—2.

సోవియెట్ రష్యాలో 1979 ఏప్రిల్ 28 నుంచి మే 17వ తేదీ వరకూ పర్యటించి వచ్చిన 17 మంది భారతీయులలో చుక్కపల్లి పిచ్చయ్యగారు ఒకరు. తమ పర్యటన అనుభవాలనూ, లెనిన్‌గ్రాడ్, మాస్కో, తాష్కెంట్, బోలీలో తమ పర్యటనానుభవాలనూ, మానిన దేశమంతా ఈ పుస్తకంలో పిచ్చయ్యగారు కుప్పగా వ్రాశారు. ఇలాంటి పర్యటనలలో పాల్గొనే వారు అయా దేశాల విదాగల అధికారసంగలవారై ఉండటం సహజం. ఆ దేశంలో సాంఘిక ఆర్థిక పరిస్థితులు మన దేశంలో మెరుగ్గా ఉన్నాయనే అభిప్రాయం ముందుగా మనస్సులో ఏర్పడి, మక్కువనగా రూపొందుతుంది. కనుకనే ఫలానా దేశం చూసి వస్తే బాగుంటుందనిపించుతుంది సామాన్యులకు. ఇక పరిశ్రమలు, వాణిజ్యం వంటి వాటిలో పని చేసేవారికి మరొక రకం అభిప్రాయాలుండే అవకాశం ఉన్నది. పోతే కళాకారులూ, నటులూ సాహితీపరులు వంటి వారి పర్యటనోద్దేశాలు మరొకరకంగా ఉంటాయి. ఇంతకూ చెప్పవచ్చేదేమిటంటే ఈ రకం వ్యక్తులు ఇదేశాలలో పర్యటించి వచ్చి, తమ పర్యటనానుభవాలను విషయ ప్రధానంగా వ్రాయజాలకపోవచ్చు. అందుకు పైన వివరించినవి కాక ఇంకా పెక్కు కారణాలుంటాయి. పిచ్చయ్యగారు ఇలాంటి పరిమితులుకలితంగా ఈ పుస్తకం వ్రాయడానికి కొంత యత్నించినట్లు కనిపిస్తుంది. వ్రాసిన అంశాలయినా చాలా క్లుప్తంగా ఉన్నాయి. చారిత్రిక సాంఘికఆర్థికాది పూర్వాంశాల ప్రస్తావన ఈ పుస్తకంలో అంతగా కనిపించదు. కేవలం పర్యటనానుభవాల సమీక్షగా తయారయింది. పుస్తకం తాష్కెంట్‌లోని తమ పర్యటనానుభవాలను ఇంకా విస్తరంగా వ్రాసి ఉండవచ్చు. అక్కడి ప్రజల ఆర్థిక, సాంఘిక జీవన విధానాన్ని ఇంకా వివరంగా పరిశీలించి ఉండొచ్చు. ఇటువంటి చిన్న లోపాలకే మొచ్చెగానీ, వ్రాసినంత వరకూ ఈ రచయిత బాగా వ్రాశారు. ఈ పుస్తకం 32వ పుటలోని "సోషలిస్టు "వ్యవస్థ విశిష్టత నుంచి వ్యవసాయము, పరిశ్రమలు, విద్యావిధానం, ఆరోగ్యం, గృహ నిర్మాణం, కళా రంగం, సినిమా అనే ఉప శీర్షికల కింద ఈ రచయిత వ్రాసిన అంశాలు ప్రత్యేకంగా పరిశీలించి చర్చించదగినవి. 'మనకు తోచిన విధంగా వ్రాయడం, మాట్లాడటం, ఏ విధమైన బాధ్యత లేకుండా వ్యవహరించడమే "స్వేచ్ఛ" అనే కాదు "41వ 7పుట. ఇలా అని ఎవరన్నారు? బాధ్యతారహితమైన స్వేచ్ఛ మాత్రం స్వేచ్ఛ కాదు. నిజమే. బాధ్యత అంటే ఏమిటి? ప్రజలను చైతన్యపరచడం బాధ్యతలలో ఒకటని అంగీకరిస్తే— చైతన్యం అనే మాటకు నిర్వచనం అవసరమవుతుంది. పాలక వర్గం లక్ష్యాల కనుగుణంగా ప్రవర్తించడమే బాధ్యత అని వివరించవచ్చు. ప్రజలు ఇలా ప్రవర్తించేట్టు చేయడమే చైతన్యంగా నిర్వచించవచ్చు. ఇలాంటి అంశాలన్నీ ఆయా దేశాలూ, ప్రజలూ అనుసరించే తాత్విక దృష్టిపై ఆధారపడి ఉంటాయి. యుద్ధాలను నివారించి శాంతిని కాపాడవచ్చునని ప్రతి దేశమూ ప్రవచిస్తుంది. కానీ, వాస్తవ రాజకీయ నీతి వర్తమానంలో ఎలా ఉన్నదో విజ్ఞులు పరిశీలించాలి. ఇక "మనయాత్రికులు" అనే ఉప శీర్షికను పిచ్చయ్యగారు వ్రాసిన అంశాలను విదేశీ యాత్రలకు వెళ్లదలచే వారందరూ పరిశీలించాలి. అయినా పిచ్చయ్యగారు పేర్కొన్నవి. సరి దిద్దుకోలేనంత పెద్ద లోపాలేమీకావు. ఎవరి అభిమానం వారిది. ఎవరి అలవాటు వారిది. అయినా ఇది మంచి పుస్తకమే!

— వి. ఎన్. అవధాని

డాక్టరు కబుర్లు

అనారోగ్య కారణాలు—14

గతవారం వ్యాసంలో రాజకీయ నిర్ణయాలు ఎలా అనారోగ్య కారణాలవుతాయో పరిశీలించాం! ఈ వారం అనారోగ్యానికి తోడ్పడేఇతర కారణాలను పరిశీలిద్దాం!

కొందరికి పుట్టుకతోనే కొన్ని లోపాలు ఉంటాయి. వీటిని వైద్యులు కన్‌జెనిటల్ డిసీసెస్ అని అంటారు.

మన శరీరంలోని జీవకణాలలో ఎన్నో రసాయనిక మార్పులు అనుక్షణమూ జరుగుతూ ఉంటాయి. అలా జరిగితే రసాయనిక మార్పులు తల్లి గర్భంలో ఉన్న మొదటి మూడు నెలల్లో అతి ముఖ్యమైన పని చెప్పవలసి ఉన్నది.

కొందరికి పుట్టుకతోనే పెదిమలు చీలి ఉంటాయి. కొందరికి హృదయ నిర్మాణంలో కొన్ని లోపాలు ఉంటాయి. కొందరికి కాళ్లు వంకరగా ఉండడం, చేతులో కాళ్లు ఎక్కువ సంఖ్యలో వేళ్లు ఉండడం అన్నీ కన్‌జెనిటల్ రోగాలే!

వంశపారంపర్యంగా రాగల రోగాలు

కొన్ని రోగాలు వంశపారంపర్యంగా వచ్చే, అవకాశం ఉన్నది. అలర్జీ వల్ల రాగల రోగాలు డయాబెటిస్, రక్తపు పోటు, మొదలయినవి వంశ పారంపర్యంగా రాగలవని శాస్త్రజ్ఞుల అంచనా!

మన దేశంలో కొన్ని రోగాలు వంశ పారంపర్యంగా వస్తాయనే మూఢ నమ్మకం ఉంటూ వస్తున్నది. కుష్ఠురోగం, క్షయ, చర్మంమీద ఏర్పడే బొల్లివంటి మచ్చలు వంశ పారంపర్యంగా వస్తాయనే నమ్మకం ప్రజలలో ఉన్నది. కానీశాస్త్రీయకరంగాఅదినిజంకాదు

కొన్ని రోగాలు మన శరీరం జీర్ణమయిన పదార్థాలను ఉపయోగించుకోవటంలో ఉన్న అవకతవకలవల్ల ఏర్పడతాయి. వీటినివైద్యులు మెటబాలిక్ రోగాలు అని అంటారు. కార్బోహైడ్రేట్‌లు (పిండి పదార్థాలు) కొవ్వు పదార్థాలు, ప్రొటీనులు కొందరి శరీరాలలో కొన్ని ఎంజైములు సరిగా పనిచేయక పోవడంవల్ల, పూర్తిగా ఉపయోగింపబడవు. అందు వల్ల కొన్ని రోగాలు ఏర్పడతాయి. ఇటువంటి రోగాలు పుట్టుకతోనే రాతగినా, కొన్ని సం.ల వయస్సు వచ్చేవరకూ ఈ రోగ లక్షణాలు బయటపడవు.

కొందరు పిల్లల మూత్రం విసర్జించబడిన కొంతసేపటికల్లా రంగు, దాదాపు ఎర్రగా మారటం జరుగుతుంది. ఇది కూడా ఒక మెటబాలిక్ రోగమే! దీనిని ఆల్ కాప్టాన్యూరియా అంటారు.

మన శరీరంలోని భాగాలు నిరంతరంగా పని చేస్తూ ఉండడం వల్ల కాలక్రమేణా ఆ భాగాలు అరిగిపోయినట్లు, అవటంగాని, లేక అయా భాగాలలో పాకుడు వంటి పదార్థం (అతి రోస్క్లిరోసిస్) చేరటంగాని జరగవచ్చును. కాళ్లు నట్టేసినట్లు అవటం, నడుము వంగి పోవడం, హృద్రోగాలు, రక్తపు పోటు, మూత్రాశయ రోగాలు, కీళ్ల రోగాలు వయస్సు మీరినవారికి సహజంగానే ఏర్పడే అవకాశం ఉన్నది.

వీటిని డిజెనరేటివ్ డిసీసెస్ అని వైద్యులు వ్యవహరిస్తారు.

— డా. కె. వెంకటేశ్వరరావు.

తేఖలు

అధికారభాష—తెలుగు

ఆర్యా! పరిపాలనా వ్యవస్థలో అధికార భాషగా తెలుగును ఏ విధముగా ఉపయోగిస్తున్నారో — పరిశీలించటానికి మరియు అవసరమైన అదేశాలు నివ్వటానికి యీ మధ్య అధికార భాషా సంఘ అధ్యక్షులు శ్రీ నారాయణ రెడ్డిగారు ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని జిల్లాల ముఖ్య తాలూకాలలోని ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించారు. బాగానేవుంది. కానీ మన ప్రభుత్వం అనలు తెలుగురాని యితర రాష్ట్రీయులను తాత్కాలికప్రాతిపదికపై కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను మన రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయములకు అధికారులుగా నియమిస్తుంది. ఈ నియామకం వలన ఆ తెలుగురాని యితర రాష్ట్రీయులు అధికార భాషగా తెలుగును ఏ విధంగా అభివృద్ధి చేయగలరు? అనలు వారికి తెలుగేరాదు కదా! అందుచేత మన రాష్ట్ర ప్రభుత్వం తెలుగు తెలియని యితర రాష్ట్రీయులను తాత్కాలిక ప్రాతిపదికపై నియమించే ముందు విధిగా వారు తెలుగులో సామాన్య పరీక్షనందు వుత్తీర్ణులై వుండేలా చూడమని నారాయణరెడ్డిగార్ని కోరుచున్నాను. మరియు అన్ని రాష్ట్ర ప్రభుత్వకార్యాలయాలు తప్పని సరిగా తెలుగు దినపత్రికలు తీసుకొనేలా చూడమని కోరుచున్నాను.

— పి. యం. యం. కే. మూర్తి, బి—6, కొటారి బిల్డింగ్స్, తవిటోట, రాజవండ్రి—2.

అతీంద్రియ శక్తులు

ఆర్యా! 11—5—82 తేదీన పత్రికలో "అతీంద్రియ శక్తులపై పరిశోధనలు" గురించిన వ్యాసం బాగున్నది. పూర్వం మనవారు "అతీంద్రియ శక్తులవల్ల" ఎన్నో అద్భుతాలు సాధించారు. ప్రస్తుతం యంత్రాలు మానవుని మనుగడకు అనేక విధములుగా వుపయోగపడుచున్నవి. ఆ విధముగా "అతీంద్రియ శక్తులు" కూడ మానవుని మనుగడకు, దేశాభివృద్ధి కృషిలో పాలుపంచుకొనే అవకాశము కలుగగలదని ఆకాంక్షిస్తున్నాను.

—భవిరిశెట్టి చిదంబరరావు, 3—216, తిలక్‌రోడ్డు, గుడివాడ.

గరుడు—గరుత్మంత

ఆర్యా! పొదలకొండపల్లె గ్రామవాసులైన శ్రీ చేరెడ్డి శ్రీరామిరెడ్డిగారు మన ఇండియన్ ఎయిర్ లైన్సును గరుత్మంత ఎయిర్‌లైన్స్ అని పేరిడవలసినదిగా సూచించారు. (లేఖలు మే 8, 1982). ఇది బాగానే వుంది కానీ, ఇండోనేషియా దేశానికి చెందిన విమాన సర్వీస్ యొక్క పేరు "గరుడ ఎయిర్ లైన్స్" కాబట్టి మనదేశానికి సంబంధించిన విమాన సర్వీస్‌కు కూడ అదే పేరును పెట్టుట సమంజసము కాదు. ఈ విధముగా చేయుట వలన ప్రపంచ వాసులకు ఇది ఏ దేశపు విమానమో తెలియక తికమక పడగల ప్రమాదం వుంది.

—పి. కె. యస్. వి. శివరావు, మండపల్లి.

మండపేటలో....

ఆర్యా! తూర్పుగోదావరి జిల్లాలో పెరెన్నికగల్గిన పట్టణములో మండపేట ఒకటి. ఆరు సినిమా థియేటర్లతో ఎప్పుడు ప్రొద్దుట, సాయంత్రం నిత్యం జనం కలకల లాడుతూ వుంటుంది. సాయంత్రం కలువపువు సెంటరు దగ్గర మేట్నీ, ఫస్ట్ ఆట విడిచి పెడితే జనంతో ట్రాఫిక్ బందు. అర గంటవరకు బస్సులు, లారీలు ఎక్కడివి అక్కడనే వుంటున్నవి. రోడ్డు కాస్త పెద్దది చేస్తే వీటికి ట్రాఫిక్ రద్దీ వుండదు. నిత్యావసర వస్తువులు కూడా చాలా భాగా ఎక్కువగా వున్నాయి. ఉల్లిపాయలు కె. జి. 3 రూపాయలు వరకు పలుకుతుంది.ఇక్కడ ఎంత చేసవి కాలం అయినా మంచినీటి సమస్య యుండదు. పేదలకు ఇండ్ల స్థలాలు ప్రతి గ్రామానికి సెలక్షను చేయుంచారు. కాని అవి ఇండ్లు వున్నవార్కి తప్ప లేని వార్కి ఎవరికోగాని అందలేదు.

—కానాని పార్థసారధి, వేణు వైన్సు, నాళంవారి వీధి,మండపేట—533308.

బస్సుల వేళలు

ఆర్యా! పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రధాన మార్గాలలో తిరుగుతున్న ఆర్. టి. సి. బస్సులు వేళలు పాటించడం లేదు. ఫలితంగా మామూలు రోజులలో ప్రయాణాలకు కష్టంగా వున్నా, ముఖ్యంగా పంత రోజులలో, పెళ్ళిళ్ళు వచ్చే ఈ మేసిలో పిల్లలతో స్త్రీలు కిక్కిరిసి పోయి చాలా ఇబ్బందులు పడవలసి వస్తున్నది. వెంటనే బస్సుల సంఖ్యను పెంచాలని కోరుతున్నాను.

—నిమ్మల శివానందం, పిప్పర. (ప.గో)

పేరుని గురించి

ఆర్యా! శ్రీ ఎన్. టి. ఆర్. తాను స్థాపించిన పార్టీకి తెలుగుదేశం అని నామకరణం చేశారు.

ఇంతకీ "తెలుగు"కు "దేశం" అనే పదం ఎందుకు జోడించవలసి వచ్చిందో శ్రీ ఎన్. టి. ఆర్. గారు వివరవరచలేదు. దీనివలన రేపు మరే దయినా "ఉర్దుదేశం" అనో "మరే దేశం" అనోపార్టీపెట్టేప్రమాదంఉంది.

రాష్ట్ర ప్రజల కష్టనష్టాలు గురించి శ్రీ ఎన్. టి. ఆర్. వెలిబుచ్చుతున్న సానుభూతి హర్షించతగ్గదే. అయినా ప్రాంతీయ తత్వం ధ్వనించే విధంగా ప్రకటనలు చేయటం అత్యంత శోచనీయం.

అన్వర్ అలీ గోశాల ఎదుట,బోధన్. 503186

"శిలువ"

ఆర్యా ! శుక్రవారం (ఏప్రిల్ 30) పేపర్‌లో 'శిలువ' ప్రత్యక్షం గురించి చదివాను. భారతీయ కళ్యాణమంచ్‌వారు, ఇది దురుద్దేశంలో చేసిన కల్పితం' అని అన్నారని వ్రాశారు. అంత అవసరం కల్పించడానికి అక్కడేమీలేదు. ఆ సిలువలు నిజంగా అవంతటవే ఏర్పడినవి. పెయింట్ చేశారని అన్నారు. అలాంటి దానికి అసలు ఆస్కారమేలేదు. ఆ స్థలాన్ని స్వాదీనం చేసుకోడానికి, వేసిన ఎత్తుగా వారు భావిస్తున్నారు. ఆ స్థలం తప్పితే ఇంత ప్రపంచంలో ఇక స్థలమే లేదా ? సర్వ మత సమానత్వం అంటూ ఒకప్రక్క ఘోషిస్తూ, మళ్లీ మతాన్ని నిందించడం సమంజసంగాలేదు. ఎవరైనా గానీ ఇష్టపడిలేనే తప్ప, బలవంతంగా మతంలో చేర్చారు కదా ! ఎన్నో పుణ్య క్షేత్రాలలో చాలా రకాలైన మూఢ నమ్మకాలను ప్రజలు నమ్ముతున్నారు. 'అడుగు' శిల లేపక్షిలోనిది. సీత కాలిజాడ అని, హంపీలో రావణుడు సీతను తీసుకొని పోయినప్పుడు ఏర్పడిన వీరచెరగు జాడ అని ఇలాంటి వెన్నో ఉన్నాయి. వాటిని నమ్మినా, నమ్మకపోయినా మనసులోనే ఉంచుకొంటాము కాని ఇలా మత ద్వేషంతో ఏ పేపర్‌కూ ఎక్కించలేదు. ఇది వారి ఆల్పత్వాన్నే సూచిస్తుంది తప్ప వీరికి విశాల హృదయం లేదని నిరూపిస్తుంది.

మేరి నువర్క్స్, 1—4—8 బి. ఆబాద్ పేట, హిందూపురం—515 201

రచయితలకు

ఆంధ్రపత్రిక డెస్కులో పంపే వ్యాసాలు సాధ్యమైనంతక్లుప్తంగా వుండేలా చూడమని మనవి. నిడివి ఎక్కువ వ్యాసాల పరిశీలన, ప్రచురణ ఆలస్యం అయ్యే ప్రమాదం వుంది. సం.



పేరిమిలో

శ్రీ కియల్

పుతిల్ల సుబ్బారావు

[నిన్నటి సంచిత తరువాయి]

54

విజ్ఞాన్నాలా అచితూచి మాటలాడిన వైఖరిలో దృఢనిశ్చయమూ, ఆత్మవిశ్వాసమూ తొణికిసలాడాయి. సభికులంతా మంత్రముగ్ధులైనారు.

నిదుత్తరుడైన కర్మాజీ నిశ్శబ్దంగా తలవంచి నమస్కరించి సెలవు తీసికొని సభనుండి నిష్క్రమించాడు.

తరువాత ఏమీ జరగనట్లే సభముగించి, ప్రముఖులైన సర్దార్లతో అంతరంగిక సమావేశం జరిపాడు జయసింగు.

"మీరందరూ జాగ్రత్తగా వినవలసింది. ఆలంగీరు పాదుషావారు మనపై అపార విశ్వాసం ఉంచి ఈ గురుతర బాధ్యతను మన అందరిపై మోపారు. ఈ శివాజీ సామాన్యుడుకాడు. అనుక్షణమూ కనుగలిగి ఉండకపోతే ఇతన్ని అణచడం దుస్సాధ్యం. విజయసాధనకై ఏమార్గం అవలంబించదానికైనా అతడు వెనుదీయడు. మనం ఒక క్రమపద్ధతి ననుసరించి ముందుకు సాగవలసివుంది. ఇకపై మనకు సాస్వద్ కేంద్రస్థానం కాగలదు. అచ్చట నుండి సలుమూలలకూ విజృంభించవలసి వుంటుంది. ఖతుబుద్దీన్‌ఖాన్ ఏడు వేల గుర్రపు దండుతో జున్నార్ నుండి లోహగఢ

సరిహద్దు సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో తీవ్ర కృషి

భారత్—చైనా చర్చలకు నాందిగా గాన్‌సాల్వ్‌జ్ సూచన

న్యూఢిల్లీ, మే 16

చైనా-భారత్ సంబంధాలు మెరుగు పరచుకోవడంలో సరిహద్దు తగాదా ప్రధానమైన సమస్య అని దీనిని ఉభయ దేశాలు గుర్తించాయని, సరిహద్దు తగాదాను పరిష్కరించేందుకు ఉభయ దేశాలు చిత్తశుద్ధితో సుహృద్భావంతో కృతనిశ్చయంతో కృషి చేయాలని భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎరికగాన్‌సాల్వ్‌జ్ అన్నారు.

చైనా ప్రత్యేక రాయబారి శ్రీ పూహావో, ఆయన నాయకత్వాన ఢిల్లీకి వచ్చిన ప్రతినిధివర్గం సభ్యుల గౌరవార్థం శ్రీగాన్‌సాల్వ్‌జ్ విందు యిచ్చారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ యిదివరకటి చర్చలలో పరిష్కరించలేక పోయిన సమస్యలను గురించి తమంత తామే పట్టించుకొని తీవ్రంగా ఆలోచిస్తే మనము మరింత విజయవంతంగా ముందుకు పోగలమని శ్రీ గాన్‌సాల్వ్‌జ్ అన్నారు.

చైనా-భారత్ సంబంధాలు ఎగుడు దిగుడులకు లోనైనా ఉభయదేశాల ప్రభుత్వాలు, ప్రజల సంబంధాలను మెరుగు పరచుకోవలని వాంఛిస్తున్నవి గనుక ఉభయదేశాల మధ్య సంబంధాలు మెరుగవుతాయని ఆయన అన్నారు.

రెండుదేశాలకు సంబంధించి ఏర్పడిన దురదృష్టకర, సాంప్రదాయిక సంబంధాలకు ఎక్కువ ప్రాముఖ్యతను కల్పించడం అవసరమనీ, వందలకోట్ల ద్వారా ఏర్పడిన చరిత్రాత్మక సంబంధాలు పొర్లుమతం ద్వారా ఏర్పడిన సంబంధాలు ఆశించినంత ఉన్నతం గాకపోవచ్చు. ప్రగాఢంగాను తేవని శ్రీగాన్‌సాల్వ్‌జ్ అన్నారు. అయితే వరస్వరం ఎలా ప్రతిపాదించుకోవచ్చో, ఒకదేశం ప్రజల రెండవదేశం ప్రజలను వరస్వరం ఎలా గౌరవించుకోవచ్చునో తెలుసుకోవడానికి యిది దర్శనాలన్నారు.

సంబంధాలను మెరుగుపరచుకునేందుకు రెండుదేశాలు కృతనిశ్చయంతో ఈ విషయంలో ముందుకు పోయేందుకు పరస్పరం గౌరవించుకోవడం, పోత్సహించుకోవడమనేవి మంచి ప్రాతిపదిక అవుతాయన్న దృఢ విశ్వాసాన్ని శ్రీగానసాల్వ్‌జ్ వెల్లడించారు.

గత కొద్దినంవత్సరాలుగా రెండు దేశాలమధ్య సంబంధాలు అననుకూలంగానే మెరుగవుతున్నాయని. యిప్పుడు చైనా గురించి భారత ఎక్కువ తెలుసుకుందని, యితోడికంగా అవగాహన చేసుకుందని అదేవిధంగా భారత్‌ను గురించి చైనా మరింత స్పష్టంగా అవగాహన చేసుకుందని, భారత్ అంతర్గత విధానాలను, విదేశీ విధానాలను చైనాలో బాగా అవగాహన చేసుకున్నారని శ్రీ గాన్‌సాల్వ్‌జ్ అన్నారు.

ఇటీవలి సంవత్సరాలలో రెండు దేశాలమధ్య సంబంధాలు మెరుగు పరచుకోవడంలో సాధించిన ప్రగతిని పదిలంచేసుకోవడం అవసరమని, ఇరుగుపొరుగుదేశాలు గనుక భారత—చైనా సంబంధాలకు అత్యధిక ప్రాధాన్యతను రెండుదేశాలు యివ్వాలని, ప్రపంచంలోను ఈ ప్రాంతంలోను ఎదురవుతున్న సవాళ్ల కారణంగా యిది ముఖ్యమని శ్రీ గానసాల్వ్‌జ్ అన్నారు.

ఇక్కడ హైదరాబాద్ భవనంలో ద్వైపాక్షిక సమస్యలపై, ముఖ్యంగా సరిహద్దు సమస్యలపై, భారత్, చైనా అధికారుల స్థాయిలో చర్చలు ప్రారంభిస్తాయి.

శ్రీపూహావో నాయకత్వాన 11 మంది సభ్యులు గల చైనా ప్రతినిధి వర్గం గతరాత్రి యిక్కడికి వచ్చింది.

ఈ చర్చలు మూడు రోజులు కొనసాగుతాయి.

గత డిశంబరు నుండి భారత్-చైనా మధ్య సంప్రదింపులు జరుగడం యిది రెండవసారి.

పెండేకంటి అసంతృప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 16:

పశ్చిమబెంగాల్‌లో శాంతి భద్రతల పరిస్థితిపట్ల దేశీయంగా శాఖ సహాయ మంత్రి శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఇక్కడ ఒక సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన శ్రీ వెంకట సుబ్బయ్య విలేజరుల గోష్ఠిలో మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం శాంతి భద్రతలను పరిరక్షించడంలో అవసరమైన స్థాయిలో వ్యవహరించలేకపోతున్నదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఆనందమార్గీయుల హత్యాకాండను ప్రస్తావిస్తూ వ్యక్తిగతాలను బట్టి అక్కడ జరిగిన సంఘటన ముందుగా చేసుకున్న ఒక పథకం ప్రకారం జరిగిందని అనిపిస్తున్నదని రాష్ట్రప్రభుత్వం తగిన విధంగా వ్యవహరించలేదని ఆయన అన్నారు.

ఆర్.టి.సి.కి నష్టాల కారణాలు: సిబ్బంది నాయకుల ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 16:

రాష్ట్రంలో ఇటీవల ప్రైవేటు బస్‌ల నిర్వహణ అధికమై పోయిందని, వీటివి అధికారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ సిబ్బంది సంఘ నాయకులు ఆరోపించారు.

ప్రైవేటు బస్సులు ఎక్కువై పోవడంతో రాష్ట్రరోడ్ రవాణా సంస్థకు ఆదాయం తగ్గిపోతోందని ఆయన చెప్పారు. దీనికి తోడు డీజిల్ ధరలపై పన్నుల భారం ఎక్కువగా ఉండడం, పొరుగు రాష్ట్రాలకంటే ఈ రాష్ట్రంలో వాహనాల పన్ను అధికంగా ఉండడం రవాణా సంస్థకు నష్టాలు రావడానికి గల కొన్ని కారణాలని ఆయన తెలిపారు.

విజయవాడ, మరికొన్ని బస్ స్టేషనులో బుకింగ్ దగ్గరకు వచ్చి ప్రైవేటు బస్‌ల వారు ప్రయాణికులను తీసుకుపోతున్నారని, అటువంటి బస్‌లపై అధికారులు చర్య తీసుకోవాలని సంస్థలో రవాణాసంస్థ నిర్వాహకులకు రక్షణ లేకుండా పోతోందని ఆయన పేర్కొన్నారు.

1978 లో రవాణాసంస్థ ప్రాంతీయ కార్యాలయాలను వెలకొల్పడం వల్ల కూడా ఖర్చులు పెరిగిపోయాయని ఆయన అన్నారు.

కీ. శే. వసంతకాల శేషావతారం రవాణా శాఖా మంత్రిగా ఉన్నప్పుడు రవాణాసంస్థ ఆదాయం రోజుకు 10 లక్షలు పెరిగినట్లు పత్రికలలో ప్రకటించడం జరిగిందని, అదేవిధంగా ఇప్పుడు ఆదాయం పెరగకుండా ఎందుకు తగ్గుతూ వస్తోందని ఆయన ప్రశ్నించారు.

బస్ చార్జీలు గతంలో పెంచినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్యతో ప్రతిపక్ష నాయకులు చర్చలు జరిపి విభాగాలు చేపట్టడం చెప్పడం జరిగిందనీ. చర్చలు ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ బార్జీలు మాత్రం పెరిగి ఊరుకున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

సిబ్బంది తరపున తాము చెయ్యగలిగినంత వరకు పొదుపు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

మంచినీటి సప్లయ్ పథకాల పరిశీలనకు కమీషనర్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 16:

మంచినీటి ఎద్దడి గ్రామాలలో గ్రామీణ మంచినీటి సరఫరా పథకాలు ఎలా అమలు జరుగుతున్నదీ అక్కడికక్కడే పరిశీలించి, సత్వర చర్యలు తీసుకునే కమిటీతమ ఈనెల 25 నాటికి నివేదికలు సమర్పించ డానికి రాష్ట్ర ప్రభుత్వము వివిధ జిల్లాలకు కమీషనర్లను నియమించడానికి నిర్ణయించింది.

ఉన్నత స్థాయి సమావేశంలో రాష్ట్రంలో మంచినీటి సమస్యను సమీక్షించిన దరిమిలా ముఖ్యమంత్రి శ్రీ టి. వెంకటరామ్ పై విషయాన్ని వెల్లడించారు.

మంచినీటి ఎద్దడిగల గ్రామాలలో యుద్ధప్రాతిపదికన మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ వేసవికాలంలో మంచినీటి ఎద్దడి గల గ్రామాలలో మంచినీటి వసతిని కల్పించేందుకు రు. 5 కోట్లు విడుదల చేయడం జరిగిందని, 1982-83 కు రు. 25 కోట్లు ఈ పథకానికి విడుదలైందని ఆయన చెప్పారు.

నీటి ఎద్దడిఉన్న, లేని గ్రామాలలో మంచినీటి అవసరము ఉన్నదా లేదా అనేదిగా చూసేందుకు 9 మంది కమీషనర్లు 14 జిల్లాలు సందర్శిస్తారు. ఆయాగ్రామాలలో గ్రామీణ మంచినీటి సరఫరా పథకాలను పునరుద్ధరించడం వాంఛనీయమా అందుకు అదనంగా అవసరమయ్యే డబ్బు ఎంత అన్నదికూడా కమీషనర్లు సూచిస్తారు.

గొట్టపుబావులు సక్రమంగా త్రవ్వబడివనా? కొళాయిలు సరిగా తీసుకున్నారా? అన్నవి కూడా కమీషనర్లు చూస్తారు.

ఈ కమీషనర్లు ఈ నెల 25 నాటికి తమ నివేదికలు సమర్పిస్తారని ముఖ్యమంత్రి చెప్పారు.

నేటి సమావేశానికి ఆరోగ్య మంత్రి శ్రీ కోన ప్రభాకరరావు, గ్రామీణ నీటి సరఫరా మంత్రి శ్రీ ఏ. గోవర్ధనరెడ్డి రెవెన్యూ శాఖ రెండవ కార్యదర్శి శ్రీ శ్రావణ్ కుమార్, సంబంధిత శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

పార్టీనుండి వెంకటలయ్య సస్పెన్షన్‌కు డిమాండ్

హైదరాబాద్, మే 16:

ముఖ్యమంత్రి శ్రీ టి.వి.నరసింహారావు పెంకట్రామ్, ఆయన భార్య శ్రీమతి జయప్రదపై విమర్శలు చేసిన పార్లమెంట్ సభ్యుడు శ్రీ పెంచలయ్యను పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రాజేంద్రప్రసాద్ కోరారు. జిల్లాలలో జరుగుతున్న రాజకీయాలను ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నారని శ్రీ పెంచలయ్య చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. పార్టీని, పాలనా యంత్రాంగాన్ని పటిష్టం చేసేందుకు శ్రీ వెంకట్రామ్ గట్టిగా కృషి చేస్తున్నారనారు.

బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏ విధమైన కార్యక్రమాలు చేపట్టడం లేదనడం తప్పు అని ఆయన అన్నారు.

ప్రభుత్వాన్ని పార్టీని అప్రతిష్ట పాలు చేసేందుకు శ్రీ పెంచలయ్య ఈ పుకార్లు లేవదీశారని, కొత్త ముఖ్యమంత్రి పదవీ స్వీకారం చేయగానే ఇటువంటి ప్రకటనలు చేయడం ఆయనకు పరిపాటి అని శ్రీ రాజేంద్రప్రసాద్ విమర్శించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ (ఐ) వ్యవస్థాపక సభ్యురాలు. ఎల్లప్పుడూ శ్రీమతి గాంధీ పక్షనేపున్న శ్రీమతి జయప్రదపై తీవ్ర అరోపణలు చేయడాన్ని ఆయనగర్హించారు. ఏ తీరులద్వారా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందు ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేయడాన్ని శ్రీ పెంచలయ్య మానుకోవాలని ఆయన కోరారు. శ్రీ పెంచలయ్య, లయన ముఖాసాగినున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను ప్రధాన మంత్రికి, అధిష్ఠాన వర్గానికి తెలియజేస్తామన్నారు.

శ్రీ పెంచలయ్య బహిరంగంగా క్షమాపణ చెప్పుకోవాలని ఆయన కోరారు.

హిమాచల్ ప్రదేశ్‌లో మహిళా ఓటర్ల ఆధిక్యత

జలంధర్, మే 16:

హిమాచల్ ప్రదేశ్ విధానసభకు మే 19న జరుగనున్న ఎన్నికలలో మహిళా ఓటరు చాలా ప్రముఖమైన పాత్ర నిర్వహించనున్నారు. ఎందుకంటే రాష్ట్ర విధాన సభలోని మొత్తం 63 స్థానాలలోనుండి 32 నియోజక వర్గాలలో శ్రీ ఓటర్ల సంఖ్య పురుష ఓటర్ల సంఖ్య కన్నా అధికంగా ఉన్నది. మిగతా తాటలో 10 నియోజక వర్గాలలో శ్రీ. పురుష ఓటర్ల సంఖ్య సమానంగా ఉన్నది.

ఎన్నికలలో పోటీ చేస్తున్న వివిధ పార్టీలకు చెందిన ప్రముఖ నాయకుల నియోజక వర్గాలలో శ్రీ ఓటర్ల ప్రాముఖ్యత చాలా ఉన్నది. ముఖ్యమంత్రి పదవికాశిస్తున్న ఇం. కాం. అభ్యర్థి శ్రీ రాంలాల్, బి. జె. పి. అభ్యర్థి శ్రీ శాంతకుమార్ కూడా ఎక్కువ మంది శ్రీల మద్దతును పొందేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ రాంలాల్ తరువాత ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్న శ్రీమతి సరళా శర్మ నియోజక వర్గమైన జవహార్ కూడా శ్రీ ఓటర్ల సంఖ్య పురుషుల కన్నా రెండువేలు అధికం మరో కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ సర్ మహాజన్ నియోజక వర్గం నూర్‌పూర్‌లో కూడ మహిళా ఓటర్ల సంఖ్య మొగవారి కన్నా అధికంగా ఉంది.

(హి. వ.)

'ఓపెక్' దేశాలలో చమురు ఉత్పత్తి తగ్గుదల

న్యూయార్క్, మే 16:

ఈ ఏడాది మొదటి మూడు మాసాలలో పెట్రోలియం ఎగుమతి దేశాలు తతిమా స్వేచ్ఛాప్రపంచంతోపాటు కన్న ఉత్పత్తిచేశాయి. ఇలా జరగడం గత 20 ఏండ్లలో ఇదే ప్రథమం. స్వేచ్ఛా ప్రపంచదేశాలు "ఓపెక్" దేశాలతం పోలిస్తే రోజుకు సగటున 13 లక్షల బ్యారెల్స్ క్రూడాయిల్, గ్యాసోలిన్స్ ఎక్కువగా ఉత్పత్తిచేశాయి. స్వేచ్ఛాదేశాలు రోజుకు 216 లక్షల బ్యారెల్స్‌వున్నన "ఓపెక్" లో చేరిన 13 దేశాలు 203 లక్షల బ్యారెల్స్ చొప్పున ఉత్పత్తిచేసినట్లు పెట్రోలియం ఇంటెలిజెన్స్, వారపత్రిక వెల్లడించింది. ఓపెక్ దేశాలు మార్చినెలలో రోజుకు సగటున 184 లక్షలు మాత్రమే ఉత్పత్తి చేశాయి.

ప్రపంచంలో మొత్తం ఉత్పత్తి రోజుకు 561 లక్షల బ్యారెల్స్ ఈ మూడు మాసాలలో ఉత్పత్తి అయింది. అనగా 8.3 శాతం పడిపోయింది. విడుదు ఇదే కాలంలో 607 లక్షల బ్యారెల్స్ చొప్పున ఉత్పత్తి అయింది.

జూనియర్ డాక్టర్ల పికెటింగ్

హైదరాబాద్, మే 16:

17 వ తేదీ ఉదయం 8 నుండి 10 వరకు ఉస్మానియా మెడికల్ కాలేజికి చెందిన అధ్యయన ఆస్పత్రులలో పనిచేసే జూనియర్ డాక్టర్లు ఉస్మానియా ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి, ఇ.ఎన్.టి. సిలోఫర్, వరోజినీ దేవి కాన్సర్, పిచ్చామనపత్రి, గాంధీజ్జ్వర ఆస్పత్రి, ఫీవర్, ఆర్థోపెడిక్, పటన్‌చెరు గ్రామీణ ఆరోగ్య కేంద్రం మొదలయిన ఆస్పత్రులవద్ద పికెటింగ్ చెయ్యడానికి నిశ్చయించారు. జూనియర్ డాక్టర్లు సంఘ సంఘంలో తమకోర్కెలు నెరవేర్చవలసిందని ప్రభుత్వాన్ని ఎంత వేడినా అదుగో, ఇదుగో అంటూ కాలం వెళ్లబుచ్చిందికాని ఏమీ చెయ్యలేక పోయిందని ఓపికకీ చర్య తీసుకోవలసి వచ్చిందని వారు ప్రకటనలో తెలియజేశారు.

ఇంగ్లీష్ టైపిస్టుకు తెలుగు టైప్‌రైటర్

మచిలీపట్నం, మే 16:

ప్రభుత్వంలోని కొన్ని శాఖలు తమ కార్యకలాపాలను పూర్తిగా తెలుగులోనే నిర్వహించాలన్న నియమం ఉన్నప్పటికీ దానిని పాటించటం మాత్రం నామోషీగా ఉన్నట్లు తోస్తోంది.

ఇక్కడ జిల్లా పౌరసంబంధాలశాఖ కార్యాలయం జిల్లాలోని కార్యక్రమాలను అంగ్లంలో టైపుచేసి అవస్యంగానె రాజధాని ఇతర ప్రాంతాలలోని పత్రికలకు పంపిస్తూ ఉంటారు. అయితే ఇక్కడి ఈ కార్యాలయంలో ఇంగ్లీషు టైపిస్టు ఏడాదినుండి లేరు. అందుకే ఈ జిల్లాకు సంబంధించిన సమాచారం పత్రికలలో రావటంలేదు.

ఎమయితేనేం ఎట్టకేలకు ఒక ఇంగ్లీషు టైపిస్టు నియామకం జరిగింది. కానీ చోద్యం ఏమిటంటే తెలుగు భాషకు అమలు జరపాల్సిన నడుద్దేశం అకస్మాత్తుగా ప్రభుత్వానికి కలిగి ఇక్కడికి ఒక తెలుగు టైపు మిషనును పంపించింది. పర్యవసానం ఇంగ్లీషు టైపిస్టు తెలుగు టైపు మిషను

(హి.స)

ఆణ్వాయుధ విసర్జనకు ప్రతిన: ప్రపంచ మత మహాసభ విజ్ఞప్తి

మాస్కో, మే 16:

ఎప్పుడుకానీ, ఎక్కడెనా కానీ, ఏ పరిస్థితులలో కానీ అణ్వాయుధాల వినియోగానికి పూనుకోము అని అన్ని దేశాల ప్రభుత్వాలు ప్రతిన బూనాలని మత కార్యకర్తల ప్రపంచ మహాసభ విజ్ఞప్తి చేసింది.

అణ్వాయుధాలను తయారుచేయడాన్ని, మెరుగుపరచడాన్ని, పరీక్షించడాన్ని, కొత్త అణ్వాయుధాలను ఉపయోగించడాన్ని నిషేధించేసినట్లు ప్రకటించవలసిందిగాను, అణ్వాయుధాలను పూర్తిగా తొలగబెట్టే యత్నంలో మొదటిదశగా వున్న అణ్వస్త్రాలలో ఎక్కువ భాగాన్ని వెంటనే ధ్వంసం చేయవలసిందిగాను ఈ మహాసభ అణ్వస్త్ర దేశాలను కోరింది.

ఈ విజ్ఞప్తిని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రపంచంలోని అన్ని ఖండాలకు చెందిన 600 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొన్నారని టాస్ వెల్లడించింది.

అణ్వస్త్రాల అణ్వస్త్రాల పరీక్షలను నిషేధించే సంప్రదాయాన్ని ఆమోదించవలసిందిగాను సంప్రదాయ సిద్ధమైన ఆయుధాలను తగ్గించేందుకు నియంత్రణ చర్చలను కొనసాగించాలని, సమగ్రమైన అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని, బరోపాలో అణ్వాయుధాల తగ్గింపుపై సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, ఆసియా పసిఫిక్ మహాసముద్రంలో అణ్వస్త్ర పరీక్షలను వెంటనే నిషేధించాలని మహాసభ యిందుకు సంబంధించిన దేశాల ప్రభుత్వాలను కోరింది.

అణ్వాయుధాలు లేని దేశాలు అణ్వాయుధాలకు పోరాదని గట్టి నిర్ణయం తీసుకోవాలని, అన్నిదేశాలకు ప్రత్యామ్నాయ భద్రతా వ్యవస్థను రూపొందించేందుకు తమ వంతు కృషి చేయవలసిందిగా యావత్ప్రపంచాన్ని కోరింది.

అణ్వాయుధాలు తగ్గించేందుకు తీసుకున్న చర్యలను సమీక్షించేందుకు ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని, ఆసియా పసిఫిక్ మహాసముద్రంలో అణ్వస్త్ర పరీక్షలను వెంటనే నిషేధించాలని మహాసభ కోరింది.

సభలు-సమావేశాలు

చిక్కడపల్లి త్యాగరాయ గానసభ హాలులో సాయంకాలం 6 30 కి అన్నమాచార్య సంకీర్తన గుడుకలం వారిచే అన్నమాచార్య కీర్తనల కచేరి. డా॥ మంచాల జగన్నాథరావు సారథ్యంలో, ముఖ్యఅతిథి న్యాయమూర్తి శ్రీమతి కె. అమరేశ్వరి.

వివాహం

హైదరాబాద్, మే 16:

లెజిస్లేటర్ కాలనీ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ ఇ పదాశివరెడ్డి కుమారుడు చి॥ ప్రవీణ్, శ్రీ కి. రాధాకృష్ణారెడ్డి కుమార్తె చి॥ సౌ॥ కీర్తికు 16 వ తేదీ రాత్రి 10-15 కి హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో వివాహం జరిగింది.

కేన్స్ చలన చిత్రోత్సవంలో సత్యజిత్ రేకు ట్రాఫీ

కేన్స్, మే 16:

అంతర్జాతీయ చలన చిత్రోత్సవం గత రాత్రి ఇక్కడి ప్రారంభమయింది. ఉత్సవ సందర్భంగా సత్యజిత్ రాయ్ సహా 10 మంది దర్శకులకు ట్రాఫీలు బహూకరించబడ్డాయి. తతిమా 9 మంది లో శ్రీ అంద్రి తర్కోవస్కై (రష్యా) శ్రీ పెకెలాంగిరో అంటోనియోని (ఇటలీ) శ్రీ జోసెఫ్ లాసీ శ్రీ బిల్లీ విల్డర్ (అమెరికా) తదితరులున్నారు. ఇది 35వ కేన్స్ చలన చిత్రోత్సవం.

ఈ ఉత్సవంలో మొదట ప్రదర్శించబడే చిత్రం శ్రీ డ్లు. ప్రిన్స్ తీసిన "ఇన్ టోలరెన్స్." 50 దేశాల నుండి వచ్చిన 350 చిత్రాలు ఈ ఉత్సవంలో ప్రదర్శిస్తారు. 12 రోజుల పాటు ఉత్సవం సాగుతుంది. వీటిలో పరిశ్రమకు చెందిన 12 వేల మందికి పాటు 3 వేల మంది జర్నలిస్టులు కూడా వచ్చారు.

12 దేశాలనుంచి అధికారికంగా అందిన 22 చిత్రాలు ఇందులో ప్రధాన ఆకర్షణ. వాటిలో ఒక దానికి "స్వర్ణ హస్తం" బహుమతినిస్తారు. జ్యూరీలు 10 మంది విజేతలను తీసుకుంటారు. జ్యూరీలో బ్రిటిష్‌వారి గెరాల్డిన్ చాప్లిన్ కొలంబియన్ నవలారచయిత గేబ్రియల్ గార్సియా. అమెరికన్ దర్శకుడు విల్డ్ యిల్లర్ వున్నారు. ఈ 22 చిత్రాలలో అధిక భాగం శిక్షణ పొందుతున్న రచయితల నవలలు ఆధారంగా తీసినవే.

తొలిసారిగా చైనా చిత్రం ప్రదర్శిస్తున్నారు. యూగో చిత్రం కూడా వున్నది. భారత్, ఫ్రెంచ్, ఇటాలియన్, మొదలైన దేశాల చిత్రాలు కూడా ప్రదర్శించబడుతాయి.

మినీ సార్వత్రిక ఎన్నికల్లో హోరా హోరీ పోరు

న్యూఢిల్లీ, మే 16:

కేరళ, పశ్చిమ బెంగాల్, హర్యానా హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలలో ఎన్నికలకు ఇంకా మూడు రోజులే వ్యవధి వుంది. అన్ని రాజకీయ పక్షాలూ ప్రచారాన్ని ఉధృతం చేశాయి. ఈ నాలుగు రాష్ట్రాలలోనూ 5.2 స్థానాలకు ఎన్నిక జరుగుతోంది. మొత్తం 620 లక్షల మంది వోటర్లు వోటింగ్‌లో పాల్గొంటారు.

ఈ ఎన్నికలు కాంగ్రెస్ (ఐ) కి చాలా ముఖ్యమైనవి. రాష్ట్రాలకు కేంద్రానికి మధ్య సుహృద్భావ సంబంధాలు వుండాలని నినాదంచేస్తున్న కాంగ్రెస్ (ఐ) సహజంగానే రాష్ట్రాలలో స్వంత ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవడానికి కృషిచేస్తుంది. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వాలు కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ అమలుపరిస్తున్న విధానాలకు ప్రజల మద్దతు వున్నదా లేదా అనేవిషయంకూడా తేలిపోగలదు. అందువల్ల ప్రతిపక్షాలకు ఈ ఎన్నిక ముఖ్యమైనదే భారతీయ జనతా పార్టీ, లోక్‌దళ్ పార్టీలలో సహా ప్రతిపక్షాలకు ఉత్తరాదిలో ఏ మాత్రం పరపతి వుంది. కాంగ్రెస్ (ఐ) ని ఎదుర్కొనే శక్తి ఎంత మాత్రం వుంది. అనే విషయాలను కూడా ఈ ఎన్నికలు తేలుస్తాయి.

పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టులకు ప్రస్తుతం మంచి మెజారిటీ వుంది. అక్కడ వామపక్ష ప్రభుత్వం వ్యవసాయరంగంలోను, భూమి పంపిణీ విషయంలోను, విద్యోగ నిర్మాణాలను గురించి కొన్ని చర్యలు తీసుకుంది. ఆ చర్యలను ప్రజలు ఆమోదిస్తారా తిరస్కరిస్తారా అనేది ఆ రాష్ట్రంలో ప్రధానమైన సమస్యగా వుంది. కేంద్రం రాష్ట్రాలసంబంధాలుకూడా ఈ ఎన్నికలో బాగా చర్చ జరుగుతోంది గనుక ఆ సమస్యకు కూడా ఎన్నికల్లో ప్రాధాన్యం ఉంటుంది.

కేరళలో పరిస్థితి తక్కినవోట్లకన్నా భిన్నమైనది. అటు కాంగ్రెస్ (ఐ) ఇటు సి. పి. ఎం. రెండు పార్టీలూ తమ స్వతంత్ర బలంకన్నా మిత్ర పక్షాల బలం మీద ఎక్కువ ఆధారపడి వున్నాయి. 140 స్థానాల్లో కాంగ్రెస్ 35 కు, సి. పి. ఎం. 41 కి మాత్రమే పోటీ చేస్తున్నాయి. అందువల్ల ఇం కాం. నాయకత్వంలోని సమైక్య ప్రజాస్వామ్య సంఘటన గెలిచినా, సి. పి. ఎం. నాయకత్వంలోని వామపక్ష సంఘటన గెలిచినా ప్రభుత్వం స్థిరత్వం ఆ పార్టీల మిత్ర పక్షాలమీద ఆధారపడి వుంటుంది.

హర్యానా, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో ప్రతిపక్షాలు కాంగ్రెస్ (ఐ) ని ఎదుర్కొనడానికి ఐకమత్యంగా నిలవలేక పోయాయి. బి. జె. పి., లోక్‌దళాల మధ్య ఒప్పందంవున్న ఈ పార్టీల అభ్యర్థులు హిమాచల్‌ప్రదేశ్‌లో ఒకరిమీదొకరు 29 నియోజకవర్గాల్లో పోటీచేస్తున్నారు.

హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్(ఐ)కి బి. జె. పి. గట్టిపోటీ చేస్తున్నది అక్కడ రెండు పార్టీలకూ చెరో 67 మందిని నిలబెట్టారు. శాసన సభలో మొత్తం స్థానాలు 68.

ఇక హర్యానాలో పరిస్థితి వేరు. అక్కడ బి. జె. పి. లోక్‌దళ్ కలిసి ఇందిరా కాంగ్రెస్‌ను ఎదుర్కొంటున్నాయి.

పాండిచేరి గవర్నర్‌గా కె. ఎం. చాందీ

పాండిచేరి, మే 16:

పాండిచేరి లెఫ్టినెంట్ గవర్నరుగా శ్రీ కె. ఎం. చాందీ నేడు ఎదవీ ప్రమాణ స్వీకారం చేశారు.

పాండిచేరి ప్రధాన న్యాయమూర్తి డా. దేవిడ్ అన్నుస్వామి శ్రీ చాందీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

సత్యసాయి మహిళా కాలేజీ: తెలుగు విభాగం రద్దు?

గుంటూరు, మే 16:

శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంతో పాటు అవతరించిన శ్రీసత్యసాయి యూనివర్సిటీని చూసి మురిసిపోయిన జిల్లా ప్రజలకు త్వరలోనే అది తమకు అందుబాటులో లేకుండా పోనున్నదనే విషయం చూచాయగా తెలియవచ్చింది. పదో విద్యా సంవత్సరం నుండి సత్యసాయి కళాశాలలో తెలుగు మీడియంను రద్దు చేస్తూ ఎంట్రెన్స్ పరీక్షలు నిర్వహించు అలోచనలో ఉన్నట్లు తెలుస్తున్నదని. అదే జరిగితే జిల్లాలో ఎక్కువ మంది విద్యార్థులు చదివే అవకాశం వుండేదని, ఎ.పి.టి.ఎఫ్, జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ చల్లా శ్రీనివాసులు తెలియజేస్తున్నారు.

శ్రీ సత్యసాయి జిల్లా విద్యాలయ చైర్మన్‌వారుగా వున్న శ్రీ గోకాన్, కార్యదర్శి రాష్ట్రంలో కన్నడం ప్రథమ భోధనా భాషగా వుండాలని నివేదికలు సమర్పిస్తూ, తెలుగుదేశంలో తన ఆధీనంలో వున్న కళాశాలలో తెలుగును తొలగింపజేయడం చాలా శోచనీయమైన విషయమని. ఆయన అన్నారు. ఇంతవరకు ఈ ప్రాంతం ప్రజల సహకారంతో, ప్రభుత్వ గ్రాంటుతో శ్రీ సత్యసాయి మహిళా కళాశాలగా నడిచి ప్రస్తుతమానమ యిందని. ఇప్పుడు కళాశాల యాజమాన్యం తీసుకొంటున్న చర్యలవల్ల ఈ ప్రాంతం ప్రజలకు అందులో స్థానం లేకుండా పోయే ప్రమాదమున్నదని. దీనివి రాష్ట్రప్రజలు, ముఖ్యంగా అనంతపురం జిల్లా వాసులు సహించరని ఆయన హెచ్చరించారు. (కం)

బీజింగ్ క్రీడల పోటీలకు భారత బృందం

బీజింగ్, మే 16

బీజింగ్‌లో జూన్ 18 నుండి 20 వరకు అంతర్జాతీయ ట్రాక్ అండ్ ఫీల్డు క్రీడల పోటీలలో భారత్ పాల్గొంటుందని చైనా ట్రాక్ అండ్ ఫీల్డు అసోసియేషన్ ప్రతినిధి ఒకరు తెలిపారు. సోవియట్ యూనియన్, జపాన్, చెకోస్లవేకియా, జి. డి. ఆర్, ఫిన్లాండ్, థాయ్‌లాండ్ దేశాలుకూడా ఈ పోటీలలో పాల్గొంటాయని ఆయన చెప్పారు.

ఫాక్‌లాండ్‌పై బ్రిటన్ దాడులు కొనసాగింపు

లండన్, మే 16:

బ్రిటిష్ హారియర్ విమానాలు ఫాక్‌లాండ్స్ దీవులలోని అర్జెంటీనా సైనిక స్థావరాలపైనా, పోర్ స్టాన్లీ ఎయిర్ పోర్టుపైనా శనివారంనాడు వరుసదాడులుచేశాయి. ఒకజట్టుకు ప్రతినిధి ఒకరు ఈ విషయం వెల్లడించారు. విమానాలు అన్నీ సురక్షితంగా తిరిగి వచ్చాయన్నారు.

శుక్రవారం రాత్రి పెబుల్ దీవిపై జరిపిన దాడుల అనంతర చర్యగా శనివారం ఈ దాడులు జరిగాయని ఆయన అన్నారు

ఆదివారంకూడా ఈ దాడులు కొనసాగుతున్నాయా అని ప్రశ్నించగా "కొనసాగుతుండి వుండాలి" అని ఆయన జవాబిచ్చారు.

పెబుల్ దీవిపై జరిపిన దాడిలో 11 అర్జెంటీనా విమానాలు ధ్వంసం చేయబడాయనీ, ఒక మందుగుండు గిడ్డంగి ప్రేలి పేలుబడిందని ఆయన వెల్లడించారు.

ఉప్పు ఉత్పత్తి పెంచేందుకు 12 పథకాలు

విశాఖపట్నం, మే

విశాఖజిల్లాలో కాఫీతోటల పెంపకం

విశాఖపట్నం, మే 16: విశాఖపట్నం జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో పదివేల ఎకరాలలో కాఫీ తోటలు పెంచబున్నారు. సాలుకు 300 టన్నుల మేరకు ఫలసాయం లభిస్తున్నది. రు. 50 లక్షలు ఆదాయం వస్తున్నది. సాలు పొడుగునా అయిదు వందల గిరిజన కుటుంబాలకు పని పాటులు దొరుకుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖవారు ఈ కాఫీ తోటల పెంపకాన్ని చేపట్టారు. మొదట 70 ఎకరాలలో వేశారు.

చింతపల్లి గిరిజన ప్రాంతాలలో కాఫీ తోటల కోసం 1500 ఎకరాలను గుర్తించారు.

ఈ తోటలు పెంపకానికి 60 లక్షల రూపాయల బుణం పడుకోవలసివస్తోంది. అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషనను కాఫీ అభివృద్ధి మండలి కోరింది.

కాఫీ సాగులో తీసుకుంటున్న చర్యలను కాఫీ బోర్డు సభ్యులు శ్రీ అంగిరి స్వామి శ్రీ దేవయ్యలు మెచ్చుకున్నారు. ఉత్పత్తి పెంపొందించడానికి భారీ ఎత్తున కాఫీ ఎక్కువ భూమి సాగులోకి తీసుకురావాలన్నారు. గిరిజనులకు పనికల్పించడానికి దీనివుతుంది. పరాయల తోటలు వేయడానికి కూడా ఎక్కువ అవకాశాలు ఉన్నాయని భావించారు.

ఈ నీరు చల్లే పథకం క్రింద నీటి వనరుల దగ్గ మోటారులు వర్షాలు తక్కువగా ఉండే జూలై సెప్టెంబరు నెలలో నీరు చల్లుతారు.

తూర్పు గోదావరి జిల్లా పామలేరు పనిమీద 81 వేల ఎకరాలు కాఫీ సాగుకు అనువుగా ఉన్నదన్న అభిప్రాయాన్ని కాఫీ విస్తరణ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ బాలసుబ్రహ్మణ్యం వ్యక్తపరిచారు. (భారతి)

అనంతపురంజిల్లా కల్లూరు గ్రామంవద్ద అగ్రహారం ఆంజనేయస్వామిదేవాయలయ జీర్ణోద్ధరణ కార్యక్రమం చేపట్టబడింది. ఈ సందర్భంగా దేవాదాయశాఖమంత్రి శ్రీ పి. వి. చౌదరి రాజగోపురం నిర్మించేందుకు శిల్పపనికి సహకరించిన శ్రీ సి. యు. నారాయణకు మెమొంటో బహూకరిస్తున్న దృశ్యం. దేవాదాయశాఖ కమీషనరు శ్రీ పి. రాజగోపాలరాజు, శ్రీ ఎం. వి. గుప్త, తదితరులు కూడా ఈ చిత్రంలో వున్నారు.

కాలువలో లారీ బోల్తా: నలుగురు దుర్మరణం

బందరు, మే 16: గన్నవరంతాలూకా పీరవల్లి పోలీసు స్టేషను పరిధిలో తెల్లపోలుకు 5 మైళ్ల సమీపంలోని పిల్లకోడువద్ద పెండ్లి బృందంతో వేగంగా వస్తున్న లారీ వేగాన్ని అదుపు చేయలేక పోవటంతో లారీ కాలవలో పడిపోయి తుమ్మచెట్టుకు ఢీకొనటం, లారీ క్యాబిన్ అంతా తుక్కు తుక్కు అవటంతో అందులో ప్రయాణం చేస్తున్న వారిలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోగా మరొకరు ఏలూరు ఆసుపత్రిలో చనిపోయినట్లు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. వెంకటేశ్వరరావు చెప్పారు.

చనిపోయినవారిపేర్లు: కాగితాల సీతారామయ్య (9), దేవిరెడ్డి సుబ్బారెడ్డి, తియ్యగూడ వెంకటరామిరెడ్డి (ఆసుపత్రిలో చనిపోయాడు), తియ్యగూడ సుబ్బారెడ్డి (23),

తియ్యగూడ సుబ్బారెడ్డికి రెండు రోజుల్లో వివాహం జరగవలసిఉంది. ఏ. పీ. టబ్ల్యు. 3853 లారీ పామర్రుకు పెండ్లి బృందంతో వచ్చి తిరిగి వస్తుగావానికి చేరుతుండగా 5 మైళ్ల సమీపంలో ఈ ప్రమాదం జరిగిందని ఎస్. ఐ. చెప్పారు.

నవదంపతులున్న కారును దాటించి ముందుకు వెళ్లే ప్రయత్నంచేసి, వేగాన్ని అదుపు చేయలేక ప్రమాదం జరిగిందని, చనిపోయిన 4గురు గాక, మరో 6గురు ఆసుపత్రిలో చేర్పబడ్డారని, గుడివాడ డి.ఎస్.పి. శ్రీ జి. వి. కృష్ణారావు పర్యవేక్షణలో నూజివీడు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. సూర్యం, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. వెంకటేశ్వరరావు సహాయంతో దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

లారీ డ్రయివరును అరెస్టు చేసి రిమాండుకు పంపామని చెప్పారు. (వి)

30 బియ్యం బస్తాలు పట్టివేత

విజయవాడ, మే 16: బోధన్ తాలూకా కోటగిరి గ్రామంలో అక్రమంగా రవాణాలో వున్న 30 బియ్యం బస్తాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎడ్లబండిని కూడా స్వాధీనం చేసుకున్నారు.

ఈ బియ్యం మహారాష్ట్రకు రవాణా చేయబడుతున్నాయని తెలిసింది.

కోటగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు జరుపుతున్నారు.

ఎన్.టి.ఆర్.యువసేన రిలే నిరాహారదీక్ష

హైదరాబాద్, మే 16: "బొబ్బిలిపులి" చిత్రం విడుదలకు "ప్రదర్శనం కల్పించిన" అవరోధాలను వెంటనే తొలగించాలని కోరుతూ ఎన్.టి.ఆర్. యువసేన శనివారంనుండి సచివాలయం వద్ద రిలే నిరాహారదీక్ష ప్రారంభించింది.

ఈ చిత్రం విడుదల అయ్యేవరకు నిరాహారదీక్ష కొనసాగుతుందని ఎన్.టి.ఆర్. యువసేన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.



బహుళ ప్రజాదరణ పొందిన యుగళ గీతం!

తెలుగు దేశంలో 300 మంది స్త్రీలు చేరిక

హైదరాబాదు, మే 16: రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ తాలూకా బాలానగర్ లో దాదాపు 300 మంది మహిళా కార్యకర్తలు "తెలుగు దేశం" పార్టీలో చేశారు. వీరంతా, ఈ నెల 12 న శాసన సభ్యుడు శ్రీ పి. నారాయణ అధ్యక్షతన సమావేశమై "తెలుగు దేశం" పార్టీకి తమ మద్దతు ప్రకటించారు. తెలుగు దేశం పార్టీ సారథ్య వహించు సభ్యుడు శ్రీ టి. ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలో ప్రజల బాధలను పట్టించుకునే ప్రభుత్వం ఇంతవరకూ రాలేదనీ, తెలుగు వారి ప్రతిష్ఠ కాపాడటానికి కంకణం కట్టిన "తెలుగు దేశం" పార్టీని గెలిపించి, రాష్ట్రంలో మంచి పరిపాలనకు పునాదివేయాలని ఉద్బోధించారు.

బాలానగర్ మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి లలితాపేర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో స్త్రీలకు స్వేచ్ఛగానీ, రక్షణగా లేకుండా పోయిందనీ, మహిళల రక్షణకీ, అభ్యున్నతికీ పడుకట్టిన తెలుగు దేశం పార్టీని మహిళలంతా గెలిపించాలని అన్నారు. శ్రీమతి జి. శాంతాదేవి, వి. ఎ. రెడ్డి, పి. రమజమ్మ, అంజనీ కృష్ణ కూడా ప్రసంగించారు.

పాళ్యం తాండా ప్రజల ఇక్కట్లు

గుత్తి, మే 16: గిరిజన వంశీయులకి ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఒకసారి పాళ్యంతాండా ఎదిస్థితిని పరిశీలిస్తే, తాము చేస్తున్న సౌకర్యాలు గిరిజనులకు ఎంతవరకు అందుబాటులోనికి వస్తున్నవో అర్థం అవుతుంది. గుత్తి తాలూకాలో ఒక మారుమూల ప్రాంతంలో వున్న గిరిజన గ్రామం పాళ్యంతాండా. ఇక్కడ 12 వందల మంది సుగాలీలు వున్నారు. తాండాకు నాయకత్వం వహిస్తున్న ఒకరిద్దరికు తప్ప మిగతావారికి మట్టిమిద్దెలు లేవు. 150 కుటుంబాలు కేవలం గుడిసెలలో నివసిస్తున్నారు. ఆఖరికి వారు కొలిచే దేవతకు కూడా గుడి అనేది లేదు. గుడిసెలుకూడాలేని వారికోసం ప్రభుత్వం పట్టాలయితే ఇచ్చింది కాని, సకాలంలో గిడసెనా ప్లాట్లు వేసి స్థలం స్వాధీనం చేయలేదు.

పోస్టల్ సౌకర్యం కల్పించినామనే టందుకు గుర్తుగా పోస్టల్ డబ్బా కట్టారుకాని, ఇందులో వేసిన జాబులు అందులో వుంటాయని, కనీసం నెల కొకసారైనా పోస్టుమాన్ తాండాకు రాడని, అందువలన జాబులు డబ్బాలో వేయకుండా రామగిరికి కాని, పాళ్యానికి గాని తీసుకుపోయి వేసి వస్తుంటామని సుగాలీలు తెలిపారు, విద్యుచ్ఛక్తి వైద్యసౌకర్యం అసలే లేవని. రోడు సరిగా లేదని. ఎక్కడికి వెళ్లాలన్నా 10 కి. మీ. నడచి వెళ్ళాలని వారు అన్నారు. గొర్రెల పెంపకం కనీ మిత్తం తాండాలోని 48 కుటుంబాలకు ఒక్కొక్కరికి నాలుగువేలు పొదుపున రుణం లభించినదనీ, ఆ మొత్తానికి గొర్రెలను కొంటే, అవి పారుడు వ్యాధితో చనిపోయాయని, ఇన్సూరెన్సుడబ్బు తీసుకుందామంటే, ఎకరువుల డాక్టరు సరిఫికెట్ ఇవ్వలేదని వారు వాపోయారు. తాండాకు ఏదైనా సౌకర్యం కల్పించుకుందామంటే సర్పంచ్‌కూడ మాపోడు కాదని, గిరిజనులకు రిజర్వుచేయబడిన మా పంచాయతికి అత్యక్షులానికి చెందిన వ్యక్తిని సర్పంచ్‌గా చేసి అధికారులు మాకు అన్యాయం చేశారని వారు ఆరోపించారు.

ఇటీవల ఈ తాండాను సందర్శించిన పార్లమెంటుసభ్యుడు శ్రీ దరూరు పుల్లయ్యకు వారు ఈ విషయాలు విన్నవిస్తూ, సుగాలీజాతికి చెందిన వ్యక్తిని తమ పంచాయతీకి సర్పంచ్‌గా వేయాలని, త్రాగనీటి సమస్య తీర్చేందుకు మూడు బోరింగులు వేయాలని, విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించాలని, రోడు వేసి ప్రయాణ సదుపాయం కల్పించాలని, పట్టాలిచ్చిన ఇండ్లస్థలాలకు ప్లాటువేసి గెడిసెల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని వారు కోరుతున్నారు. (కం)

బెళుగుప్పలో తెలుగుదేశం శాఖ

బెళుగుప్ప, మే 16: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం తాలూకా బెళుగుప్ప గ్రామంలో తెలుగు దేశం పార్టీ నెలకొల్పబడింది శ్రీ జె. రామిరెడ్డి ఆధ్వర్యంలో కార్య వర్గానికి ఎన్నికలు జరిగాయి.

అధ్యక్షుడుగా శ్రీ బి. రామిరెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ హాజీపీరా. కార్యదర్శులుగా శ్రీ బి. ప్రభాకర్. శ్రీ పె. గోపాలరెడ్డి, శ్రీ కె. గంగాధర. కోశాధికారిగా శ్రీ పె. రామిరెడ్డి ఎన్నికయ్యారు. తెలుగు దేశం పార్టీని పటిష్ఠం చేయాలని సభ్యులు తీర్మానించారు.

గూగూడులో యాత్రికుల కు విశ్రాంతి భవనాలు

శింగనమల, మే 16: శింగనమల తాలూకా గూగూడు గ్రామములో శ్రీ కుళ్ళాయిస్వామి దర్శనార్థం వచ్చే యాత్రికుల కొరకు నిర్మించిన విశ్రాంతి భవనాలకు దేవాదాయశాఖ కమీషనరు శ్రీ పి. ఎస్. రాజగోపాలరాజు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ యస్. దరియాహుసేన్ ప్రార్థన గీత ఆలపించారు. సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ మంత్రి శ్రీ పి. వి. చౌదరి ప్రసంగిస్తూ, ముఖ్యంగా ధర్మకర్తల మండలికారు వసతి గృహాలను పరిరక్షించటం ముఖ్యమని. యాత్రికుల సౌకర్యారం ఇంకనూ వసతి గృహాలను నిర్మించాలని. యాత్రికులకు పూర్తి సౌకర్యాలు కలుగజేసినపుడే దేవస్థానం నిధులుకూడా పెరగటానికి వీలుంటుందన్నారు.

దేవాదాయశాఖ కమీషనర్ శ్రీ రాజగోపాలరాజు మాట్లాడుతూ హిందూ ముస్లింల సఖ్యతకు ప్రతిబింబమే గూగూడులోని శ్రీ కుళ్ళాయిస్వామి దేవస్థానమన్నారు.

గూగూడులోని ఉన్నత పాఠశాల భవనాలకు నిధులు కేటాయించాలని శింగనమల శాసన సభ్యురాలు, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ శ్రీమతి బి. రుక్మిణీదేవి మంత్రిని కోరారు. శ్రీ లత్మన్న, శ్రీ ఎస్. రామారావు తదితరులు ప్రసంగించారు. శ్రీయుతులు ఎస్. నరసింహారావు (డిప్యూటీ కమీషనరు), ఏ. నాగిరెడ్డి (అసిస్టెంటు కమీషనరు), అలం వెంకట నాయుడు (శింగనమల సమితి అధ్యక్షులు) సి. వెంకటస్వామి (శింగనమల తహశీల్దారు) తదితర అధికార, అనధికారులు, పురప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ కె. సుబ్బారత్నయ్య, ఇతర సభ్యులు స్వాగతం చెప్పారు.

పీలూమోడీచే కొత్త పార్టీ

చండీఘర్, మే 16: ప్రస్తుత కలుషిత రాజకీయాలకు ప్రత్యామ్నాయం చూపేందుకు తాను ఒక కొత్త పార్టీని నెలకొల్పనున్నవని జనతాపార్టీ నాయకుడు శ్రీ పీలూమోడి ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ సూచనగా చెప్పారు.

దేశ రాజకీయాలు "పట్టి చిత్రప్రాయం"గా తయారైనాయని. ప్రస్తుత రాజకీయవాదులు పరస్పర విపరీతధరులు, ధనాశ పరులూనని శ్రీ మోడి అన్నారు.

శ్యాడ్ - బీచ్‌లో ఖాళీ యిండ్ల స్థలములు అమ్మకము

అంతర్జాతీయ, ప్రఖ్యాతి వహించిన గొప్ప విహారకేంద్రముగా అందమైన, ప్రశాంతమైన పరిసరములతో మద్రాస్, ఈస్ట్‌కోస్ట్ రోడ్‌లో కోవలము, మహాబలిపురముల మధ్య విశాలమైన, సమజమైన బీచ్ త్వరితముగా అభివృద్ధి చేయబడుచున్నది. సముద్రమునకెదురుగా స్వంతహాక్కుగల కాటేజీలు నిర్మించబడుచున్నవి. గృహ నిర్మాణములో అద్దె కాటేజీలతో కాఫీహోటేరియా, ఈత కొలను, పిల్లల ఆటస్థలము, చిన్న థియేటరు, ఇండోర్ గేమ్స్, సముద్రపొడ్డున విశ్రాంతి, షూటింగ్, వినోదపు గుర్రపు స్వారీ, యోగ, శారీర వ్యాయామ శిక్షణకేంద్రము వగైరా విశాల వనరులుగల ఈ ప్రముఖ విహారకేంద్రములో మీరు స్థలము బుక్‌చేసుకోండి. సరసటి నెలలో ఆకర్షవంతమైన, ఆధునిక, సముద్రానెదురుగా, పూర్తి ఫర్నిచరుతో, కట్టిపిడ్డము చేయబడిన ప్రిఫ్‌లెవెల్ కాటేజీలు అమ్మకానికై నిరీక్షించండి. సంప్రదించండి.

The Madras Modern Builders Ltd,
3, Rama Rao Street, Madras-600017, (Phone: 449498)

శాతవాహన ప్రత్తి ఉత్పత్తిదారుల సహకార నూలు మిల్లు లిమిటెడ్, సత్తెనపల్లి (గుంటూరు జిల్లా)

మహాజన సభ నోటీసు

పై మిల్లు యొక్క సర్వసభ్య సమావేశము (జనరల్‌బాడీ మీటింగ్) 20-6-1982వ తేదీ గురువారం సాయంత్రం 4-00గంటలకు మిల్లు ఆవరణలో జరుగును. సభ్యులందరూ సదరు సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరడమైనది.

(మేనేజింగు కమిటీ వారి అనుమతితో)
యం. కె. చౌదరి,
మేనేజింగు డైరెక్టరు.





తిరుపతి తిరుమల బస్సు ప్రయాణీకుల దురవస్థ

తిరుపతి, మే 16: తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి పోదలచిన వేలాదిమంది యాత్రికులు తిరుపతి బస్‌స్టాండ్‌లో ఎండనుంచి రక్షణ కల్పించే ఆచ్ఛాదన ఏమీ లేనందున బస్సుల కోసం గంటల తరబడి పడిగాపులు పడడమేగాక తీవ్రమైన ఎండవేడిమికి కూడా గురికావలసివస్తున్నది.

అంతేగాక బస్సు టిక్కెట్లను బ్లాక్ మార్కెట్ చేసేవారు మూడు రూపాయల టిక్కెట్‌ను 12రూపాయలకు విక్రయించి ప్రయాణికులను దోచుకుంటున్నారని తెలియవచ్చింది. తిరుమల, తిరుపతి బస్సు సర్వీసును ఆర్. టి. సి. చేపట్టిన తర్వాత ఈబ్లాక్‌మార్కెట్‌దారులు రంగంలోకి దిగారని తెలుస్తున్నది. బస్సు టిక్కెట్లు బ్లాక్‌మార్కెటింగ్‌ను ఆర్. టి. సి. అధికారుల దృష్టికి తీసుకురాగా రద్దీ హెచ్చుగాఉండే తరుణాల్లో మరిన్ని బస్సులునడిపితేనే బస్సు టిక్కెట్లు బ్లాక్‌మార్కెటింగ్‌ను నిరోధించడం సాధ్యమవుతుందని అన్నారు.

శ్రీ వెంకటేశ్వరస్వామి కూడా తన సమక్షంలో జరుగుతున్న బ్లాక్‌మార్కెటింగ్‌ను అరికట్టలేకపోతున్నాడని యాత్రికులు వాపోతున్నారు.

తెలుగుదేశంలో బావికాడపల్లె సర్పంచ్ చేరిక

హైదరాబాదు, మే 16: కడపజిల్లా బావికాడపల్లె గ్రామ పంచాయత్ సర్పంచ్ శ్రీ కోపూరు సిదయ్యనాయుడు, తమ సహచరులు ఐదువందల మందితో సహా "తెలుగు దేశం" పార్టీలో సభ్యులుగా చేరారు. పార్టీ ఆశయాలను పరిపాలనం చేసేందుకు ఎంతటి త్యాగానికయినా పెనుకంజ వేయబోమని వారు ప్రమాణాలు చేశారు.

కడప జిల్లాలో ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ మంగంపేట ఉద్యోగుల యూనియన్ సంయుక్త కార్యదర్శి శ్రీ సి హెచ్. శంకరయ్య కూడా "తెలుగుదేశం" పార్టీలో చేరారు.

నల్లగుట్ట చెరువుకు కొరకోళ్ల డాం నీరు విడుదలకై అభ్యర్థన

అనంతపురం, మే 16: తూములెర్ల సమితిలోని పజరా చెన్నమనాయని కోట గ్రామ సమీపంలోనే కొరకోళ్ల డాం కలుపు తున్నప్పటికీ ఈ గ్రామంలోని నల్లగుట్ట తలాపు చెరువుకు నీరు విడుదల చేయకపోవడం దురదృష్టకరమని సర్పంచ్ శ్రీ తలుపుల రామసుబ్బయ్య అన్నారు, ఈ చెరువుకు ఈ కాలువ నీటిని విడుదల చేసి నట్లయితే కనీసం వెయ్యి ఎకరాలకు సరిపోయే నీరు నిల్వ చేయవచ్చునన్నారు.

ప్రస్తుత చెన్నమనాయని కోట దగ్గర త్రిమే ఈ కాలువ సర్వే జరిగిందని. పని ఇంకా ప్రారంభించబడ లేదని, కావున బీదప్రజల మొర ఆలకించి సర్వే చేయించి మీ తాలా చెరువులకు మాదిరిగా ఈ చెరువుకు నీరు విడుదల చేసేందుకు కృషి చేయాలని కోరుతూ అయన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ పి. వెంకటసుబ్బయ్యకు ఒక వినతి పత్రం పంపారు. (వి)

లాకో పెయింట్స్ కంపెనీ తిరిగి ప్రారంభం

అనంతపురం, మే 16: తాడిపత్రి తాలూకా రాయల చెర్వు గ్రామంలో లూకో పెయింట్స్ కంపెనీ మళ్లీ ప్రారంభించబడింది. 13 మంది పట్టభద్రులు లేపాక్షి నిరుద్యోగ విద్యావంతుల సహకార పారిశ్రామిక సంస్థగా ఏర్పడి ఈ కంపెనీని నడిపేందుకు నడుం బిగించారు. జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజరు శ్రీ ఎం. తిమ్మయ్య ఈ కంపెనీని ప్రారంభించారు. అనంతపురం సహకార సెంట్రల్ స్టోర్స్ అధ్యక్షుడు శ్రీ పి. వి. రామ మోహన చౌదరి సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ తిమ్మయ్య ప్రసంగిస్తూ, షేరు హోల్డర్లు కూడా కొంత మొత్తం పెట్టుబడి క్రింద జమచేయాలన్నారు. లోక ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎ. రషీద్ స్వాగతం చెప్పారు. డి. పి. ఆర్. వో శ్రీ పి. ఎస్. ఎస్. మూర్తి, మున్సిపల్ కౌన్సిలరు శ్రీ ఎస్. రామారావు ప్రసంగించారు

పరిశ్రమల శాఖవారు ఈ కంపెనీకి రు. 95 వేలు రుణంగాను, రు. 35వేలు షేరువంగాను ఇచ్చారు. కార్యదర్శి శ్రీ అజాద్ వందన సమర్పణ చేశారు. (వి)

అనంతపురం సాంఘిక సంక్షేమశాఖ ఉద్యోగుల సంఘం

అనంతపురం, మే 16 సాంఘిక సంక్షేమ శాఖ నాల్గవ తరగతి, కంటెంజెంట్ ఉద్యోగుల సంఘం అనంతపురం శాఖ నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు—శ్రీ జి. ఆంజనేయులు. కార్యదర్శి శ్రీ ఎ. ప్రసాద్. ఉపాధ్యక్షుడు. శ్రీ జి. పాండురంగ. సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్. శ్రీరాములు, తాలూకా శాఖ ఉపాధ్యక్షుడు శ్రీ పి. అనంతరామయ్య, తాలూకా శాఖ సంయుక్త కార్యదర్శి-శ్రీ ఎం. గోపాల్, కోశాధికారి-శ్రీ జి. రంగన్న.



స్టాకిస్టులు: మాధవి సేల్స్ కార్పొరేషన్, కొత్త పేట, మెయిన్ రోడ్, విజయవాడ (ఏ.పి.) ఫోన్: 77961 భారత్ ఏజెన్సీస్, 7-2-401 అశోక్ నగర్, మిషన్ స్కూలు పిఠి, సికింద్రాబాద్ (ఏ. పి.) ఫోన్: 76595